95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ ఈ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 03 సంచిక 172
సోమవారం సెప్టెంబర్ 14,2026 పేజీలు 8 వెల-5

GOLD FINANCE
మీ బంగారం బ్యాంకుల్లో గానీ
మార్వాడి షాప్స్ ఏ ఇతరఫైనాన్స్ లో
ఉన్న మా డబ్బు తో విడిపించి
మార్కెట్ ధరకు కొనబడును
Ph: 8019645879.

## రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి: బ్రిక్స్ నేతలతో మోదీ



- గ్లోబల్ సౌత్ నిబంధనలు రూపొందించాలి.
- భిన్నత్వమే బ్రిక్స్ బలం.
- అంటువ్యాధుల ముందస్తు హెచ్చరిక వ్యవస్థకు ఏకాభిప్రాయం.
- అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ.
- బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌కు మోదీ ప్రతిపాదన.
- అరుదైన ఖనిజాలతో బెదిరింపులను వ్యతిరేకించాలి.
- జిన్‌పింగ్ సమక్షంలో చైనాపై పరోక్ష వ్యాఖ్యలు.

2లో..

## ప్రధాని మోదీని కలిసిన స్కూల్ ఫ్రెండ్..

- ప్రధాని నరేంద్ర మోదీని ఆయన చిన్ననాటి స్నేహితుడు అస్గర్‌అలీ వోహ్రా ఇటీవల కలిశారు.



2లో..

## తిరుమలలో ప్రైవేటు వాహనాలపై ఎలాంటి ఆంక్షలు లేవు: తితిదే



2లో..

ప్రైవేటు వాహనాలపై ఎలాంటి ఆంక్షలు లేవు. రోజుకు 15 వేల వాహనాల పరిమితి అవాస్తవం.

## చవితినాడు చంద్రుడిని చూస్తే ఏం చేయాలి?



2లో..



- రోశయ్య దూరదృష్టితోనే మిగులు బడ్జెట్.
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి సీఎం శంకుస్థాపన.
- పేద ఆర్యవైశ్యుల పిల్లలకూ భవనం ఉపయోగపడాలి.
- నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని రేవంత్ హామీ.
- ఆర్యవైశ్యులు రాజకీయాల్లో తమ వాటా సాధించుకోవాలని పిలుపు.

# రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్

హైదరాబాద్: మాజీ సీఎం రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఆగర్భ శ్రీమంతులకే కాదు, పేద ఆర్యవైశ్యుల బిడ్డలకు కూడా ఈ భవనం ఉపయోగపడాలన్నారు. ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనం భవిష్యత్ తరాలకు పునాదులు వేయాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారని.. పేదరికం ఉన్నా కడుపులో దాచుకుంటారని కొనియాడారు.

### కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు: కొండా మురళి

"గతంలో సీఎంలు ఎంత మంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉండేవారు. సుదీర్ఘకాలం నేను రాజకీయాల్లో రాణిస్తానని ఆయన గుర్తించారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పేవారు. ఆవేశానికి ఆలోచన తోడయితే.. భవిష్యత్ ఉంటుందని సలహా ఇచ్చారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ, దూషించరు. హైదరాబాద్‌తోనే నా అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య ఎప్పుడూ చెప్పేవారు. అందుకే ఆయన విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించాం. ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. ఆర్థిక లావాదేవీల్లో సలహాల కోసం వారినే అడుగుతారు. ఆర్యవైశ్యులంతా కలిసికట్టుగా ఉండి రాజకీయాల్లో మీ వాటా సాధించుకోవాలి" అని సీఎం అన్నారు.

## జూనియర్ హాకీ ఆసియా కప్.. భారత్‌కు డబుల్ ధమాకా





2లో..

## వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు: నాగబాబు



2లో..

## ఆపరేషన్ అరణ్య..

స్మగ్లర్లను పట్టుకున్న సిబ్బందికి పవన్ కల్యాణ్ అభినందన

**'ఆపరేషన్ అరణ్య'లో స్మగ్లర్ల పట్టివేత.**

- అటవీ సిబ్బందిని అభినందించిన పవన్ కల్యాణ్.
- దుండగుల వాహనం ఢీకొని నలుగురు సిబ్బందికి గాయాలు.
- మెరుగైన వైద్యం అందించాలని పవన్ ఆదేశం.
- చికిత్స ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని హామీ.
- అటవీ సంపద దోచుకునేవారిపై కఠిన చర్యలు.



2లో..

## మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధగా లేదు..కానీ,: కొండా సురేఖ



వరంగల్: మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధగా లేదని, కానీ, అకారణంగా తొలగించడం బాధ కలిగిస్తోందని ఎమ్మెల్యే కొండా సురేఖ అన్నారు. పదవులు కాదు.. ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే లక్ష్యమని చెప్పారు. బర్తరఫ్ తర్వాత వరంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో తొలిసారిగా కొండా సురేఖ దంపతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ.. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని వ్యాఖ్యానించారు. పేజి 2లో ▶

## యువతులతో ఏకాంత వీడియోలే అతని ప్రాణం తీశాయి

కాకినాడ: కాకినాడ సాంబమూర్తి నగర్‌లో ఈనెల 2న జరిగిన గిరిధర్ హత్య కేసును త్రీటౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితులు పాలేపు వివేక్, ఏలూరి రామకృష్ణను అరెస్టు చేసి.. పేజి 2లో ▶



## కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు: కొండా మురళి



2లో..

## గవర్నర్ అశోక్ గజపతి రాజును కలిసిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను



విజయనగరం: ఇటీవల తెదేపాలో చేరిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మేనల్లుడు చిన్న శ్రీను.. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. గోవా లోక్‌భవన్‌కు వెళ్లి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెదేపాలో పెద్దల ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా చిన్న శ్రీను అన్నారు. విజయనగరం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. చిన్న శ్రీను, ఆయన కుమార్తెకు అశోక్ గజపతిరాజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీ టెట్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఇూా ూజు 2026) ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లలో 51 శాతం మంది, రెగ్యులర్ అభ్యర్థుల్లో 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. టెట్‌లో విజయం సాధించిన అభ్యర్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. అర్హత సాధించలేకపోయిన వారు నిరుత్సాహపడొద్దని కోరారు. ఈ ఫలితాలను https://tet2dsc.apcf-ss.in/లో చూసుకోవచ్చు. వాట్సాప్ ద్వారా 9552300009 నెంబర్‌లోనూ ఫలితాలు తెలుసుకోవచ్చు. పేజి 2లో ▶



# సంపాదకీయం

## తెలుగునాట రాజకీయాలకు ఏదో శాపం!

భారత్–పాకిస్థాన్ మధ్య నెలకొన్న శత్రుత్వాన్ని మించి రేవంత్ రెడ్డి– కేసీఆర్ మధ్య శత్రుత్వం నెలకొంది. 'ప్రజలు అవకాశం ఇచ్చినంత కాలం అధికారంలో ఉన్నాం. ఇప్పుడు ఇతరులకు అవకాశం ఇచ్చారు. మళ్లీ మనకు ప్రజలు అవకాశం ఇచ్చే వరకు వేచి చూద్దాం' అనే ధోరణి కేసీఆర్ కుటుంబంలో కనిపించడం లేదు. 'ప్రజలు ఇంత కాలానికి అవకాశం ఇచ్చారు. అధికారంలో ఉన్నంత కాలం హుందాగా ఉందాం' అన్న వైఖరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో కనిపించడం లేదు.తెలంగాణ శాసనసభ సమావేశాల ప్రారంభం రోజు పోలీసులతో జరిగిన ఘర్షణ సందర్భంగా అసంకల్పితంగా చోటు చేసుకున్న పరిణామాలతో అధికార, ప్రతిపక్షాలు పరస్పరం కేసులు పెట్టుకొనే పరిస్థితి ఏమిటి? హరీశ్ రావు, కేటీఆర్‌లపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయడం ఏమిటి? అధికార పక్షానికి సహనం ఎక్కువ ఉండాలి. ఎన్నికల కురుక్షేత్రంలో ఓడిన వారికి ఉక్రోషం ఉండటం సహజం. అందుకే గెలిచిన వాళ్లు సహనం అలవర్చుకోవాలి.సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు కేసీఆర్... ఆయనను ఉద్దేశించి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేసి ఉంటే ఎంతో హుందాగా ఉండేది. హుందాగా రాజకీయాలు చేయలేని స్థితికి ఎందుకు చేరుకున్నామని నేతలు ఆత్మపరిశీలన చేసుకోలేరా?అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలకు చెందిన వారిని పరుష పదజాలంతో దూషించిన కేసీఆర్, ప్రతిపక్షంలోకి చేరిన తర్వాత మాత్రం హుందాగానే వ్యవహరిస్తున్నారు. అయితే, ఆయనకు బదులుగా కేటీఆర్ రెచ్చిపోతున్నారు. ముఖ్యమంత్రి అన్న గౌరవం కూడా లేకుండా రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విరుచుకుపడుతున్నారు. సమాజం ఆమోదించలేని భాషను వాడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా హుందాగా వ్యవహరిస్తున్నారా? అంటే అదీ లేదు!ఒకప్పుడు ఉద్దండులైన నాయకులు శాసనసభలో చర్చల సందర్భంగా తమ వాక్ చాతుర్యంతో సభలో నవ్వులు పూయించేవారు. ప్రతిపక్షాల నుంచి వచ్చే చమత్కార బాణాలను అధికార పక్షం వారు కూడా ఆస్వాదించేవారు. ముఖ్యమంత్రి సైతం ముసిముసి నవ్వులు నవ్వుకొనే వారు. సభలో వాడిగా వేడిగా చర్చలు జరిగేవి. ఆ తర్వాత సభ వెలుపల అధికార, ప్రతిపక్ష సభ్యులు కలివిడిగా కాఫీలు తాగేవారు.ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయగల స్తోమత ఉన్న వారికే టికెట్లు ఇస్తున్నందున శాసనసభ్యులను ప్రశ్నించే నైతికతను ముఖ్యమంత్రులు సైతం కోల్పోతున్నారు. తప్పు చేశారని తెలిసి కూడా వారి వెనుక ఉన్న కులాన్ని, డబ్బును చూసి జంకాల్సిన పరిస్థితి. ఇదొక విష వలయంలా మారిపోయింది. తప్పు చేసి అడ్డంగా దొరికిపోయిన వారు కూడా నిస్సిగ్గుగా కులం కార్డు అడ్డుపెట్టుకొనే ప్రయత్నం చేస్తున్నారు.ప్రజా సేవకు మాత్రమే రాజకీయాలలోకి వస్తున్నామని చెప్పుకొనే వారు చంపుతాం లేదా చస్తాం అని సవాళ్లు విసురుకోవడం ఏమిటి? నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితమైన ఈ సంస్కృతి ఇప్పుడు తెలంగాణకు కూడా విస్తరించడం ఏమిటి? రాజకీయాలలో చోటు చేసుకుంటున్న పరిణామాలు రాజకీయాల పట్ల సామాన్య ప్రజల్లో జుగుప్సను కలిగిస్తున్నాయి.రాజకీయ విభేదాలు మాత్రమే ఉండాల్సిన చోట పగలు సెగలు కక్కుతున్నాయి. సిద్ధాంత వైరుధ్యాలతో చమత్కార బాణాలు రువ్వుకోవలసిన చోట అలవోకగా బూతులు ప్రవహిస్తున్నాయి. విధానాలపైన మాత్రమే విభేదించాల్సిన వాళ్లు ముష్టిఘాతాలకు సైతం వెనుకాడటం లేదు. నిర్దిష్టమైన వేదికలపైన మాత్రమే అభిప్రాయాలతో విభేదించాల్సినవాళ్లు... చొక్కా చేతులు మడిచి కొట్టుకొనే వరకూ వెళుతున్నారు. రాజకీయ ప్రత్యర్థులు అంతవరకే పరిమితం కాకుండా ఆగర్భ శత్రువులుగా మారిపోతున్నారు. పండుగలు, శుభకార్యాలలో కలసినప్పుడు ఆలింగనాలు చేసుకోవలసినవాళ్లు ఎదుటి వారి చావులను కోరుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో చోటుచేసుకుంటున్న పరిణామాలు రాజకీయాల పట్ల సామాన్య ప్రజల్లో జుగుప్సను కలిగిస్తున్నాయి. విడిపోయిన తర్వాత ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడవలసిందిపోయి రాజకీయ వైషమ్యాలలో కూరుకుపోతున్నాయి. ప్రజాసేవకు మాత్రమే రాజకీయాలలోకి వస్తున్నామని చెప్పుకొనేవారు చంపుతాం లేదా చస్తాం అని సవాళ్లు విసురుకోవడం ఏమిటి? నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితమైన ఈ

## మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధగా లేదు..కానీ,: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

"ఎంపీపీ నుంచి మంత్రి స్థాయి వరకు వచ్చాను. కొందరు ఉదయం ఒకపార్టీలో ఉండి.. మధ్యాహ్నం మరో పార్టీలోకి వెళ్తున్నారు. మేం నమ్మిన రాజశేఖర్‌రెడ్డి కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశా. కొందరు వార్డు మెంబర్‌గా కూడా రాజీనామా చేయరు. గతంలో కొందరు గుంటనక్కలు మాకు టికెట్ రాకుండా చేశారు. కాంగ్రెస్‌లో టికెట్ రాకపోతే.. కేసీఆర్ పిలిచి వరంగల్ ఈస్ట్ టికెట్ ఇచ్చారు. కేసీఆర్ టికెట్ ఇచ్చినందుకు నాడు మంత్రిగా ఉన్న వ్యక్తిని ఓడించాం. వరంగల్ ఈస్ట్‌లో మేం గెలిచినందునే ప్రజలు ప్రశాంత జీవితం గడిపారు. కొండా మురళి ఉన్నారనే ధైర్యంతో ఉండేవారు.

కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు: కొండా మురళి

బర్తరఫ్ తర్వాత అల్లర్లు చేయాలా అని కొందరు మాకు ఫోన్ చేశారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని వారికి చెప్పాను. నా నిర్ణయానికి కట్టుబడి ఉన్నందుకు కార్యకర్తలకు ధన్యవాదాలు. పదవులు ఇవాళ ఉంటాయి.. రేపు పోతాయి. పదవులు కాదు ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే మా లక్ష్యం. రేవంత్‌రెడ్డి రైతుల కోసం పాదయాత్ర చేశారు. రేవంతన్నా.. నీలాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మొదటి వ్యక్తిని నేను. అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. నాకు మంత్రి పదవి వచ్చింది. పదవి అనేది అలంకారమే.. పదవి లేకున్నా పనులు చేయొచ్చు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోం. ప్రజల్లోనే ఉంటాం. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని సీట్లూ గెలుస్తాం" అని సురేఖ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు: కొండా మురళి

మొదటిపేజీ తరువాయి

వరంగల్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కొండా మురళి అన్నారు. కొండా సురేఖ ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన తర్వాత తొలిసారిగా వరంగల్‌లో పార్టీ కార్యకర్తలతో కొండా దంపతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ... కొండా సురేఖను గెలిపించడంలో రాహుల్‌గాంధీ పాత్ర ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేశారు. "పదవులు ఇవాళ వస్తాయి.. రేపు పోతాయి. కానీ, మాట కోసం నిలబడతాం. కృతజ్ఞత అనేది మా రక్తం, మా కుటుంబంలో ఉంది. కొండా సురేఖను సారీ అని ఒక్క మాట చెప్పమన్నారు. పదవి ఉంటే ఉండనీ .. పోతే పోనీ అని నా భార్య సారీ చెప్పలేదు. ఎన్ని రోజులు బతికామన్నది కాదు.. ఎలా బతికామన్నది ముఖ్యం" అని కొండా మురళి అన్నారు.

## యువతులతో ఏకాంత వీడియోలే అతని ప్రాణం తీశాయి

మొదటిపేజీ తరువాయి

వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, కత్తి, పెన్‌డ్రైవ్ స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ ఏఎస్పీ మహంతి కిశోర్ కుమార్ తెలిపారు. గిరిధర్ వద్ద.. కొందరు యువతులతో ఏకాంతంగా ఉన్న వీడియోలు ఉన్నాయి. మద్యం మత్తులో ఆ వీడియోలను ఆయన తన స్నేహితులకు చూపించాడు. వీడియోలను యువతులు, వారి తల్లిదండ్రులకు చూపించి బ్లాక్‌మెయిల్ చేయాలనే ఉద్దేశంతో.. వాటిని తమకు ఇవ్వాలని గిరిధర్‌ను స్నేహితులు కోరారు. ఈ విషయంలో వారు ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో వివేక్, రామకృష్ణ ఇద్దరూ కలిసి కత్తితో దాడి చేసి గిరిధర్‌ను దారుణంగా హత్య చేసినట్లు ఏఎస్పీ వివరించారు.

## చవితినాడు చంద్రుడిని చూస్తే ఏం చేయాలి?

మొదటిపేజీ తరువాయి

మట్టి వినాయకుడినే తేవాలి, చంద్రుడిని చూడకూడదు, తర్వాత స్వామిని నిమజ్జనం చేయడం... ఇలా చవితి పూజలో ఎన్నో క్రతువులు ఉంటాయి.వాటన్నింటి వెనకా ఉన్న పరమార్థంతోపాటు అసలు పురాణాలు ఏం చెబుతున్నాయనేది చూద్దాం.

వినాయక వ్రత కథను చదివినా, చవితినాడు చంద్రుడిని చూడకూడదని అంటారు. ఒకవేళ పొరపాటున చూస్తే... ఏదైనా అపవాదు వస్తుందా?

చవితినాడు చంద్రుడిని చూడకూడదు అనడంలో ఒక వైజ్ఞానిక అంశం దాగుంది. భాద్రపద మాసంలో పగటితో పోలిస్తే రాత్రికాలం ఎక్కువ సమయం ఉంటుంది. ఈ సంధి కాలంలో ఉత్తర – దక్షిణ ధృవాల నుంచి వెలువడే తరంగాలు శారీరక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే ఈ కాలంలో భాద్రపదం మొదలు దక్షిణాయనం పూర్తయ్యేవరకూ అవసరం అయితేనే రాత్రివేళ ఇల్లు వదిలి బయటకు రావాలని చెబుతారు. పూర్వీకులు ఈ నియమాన్ని భాద్రపద చవితినాడే ఆరంభం చేయడంతో దాన్ని వినాయక వ్రత కథకూ ఆపాదించారు. కథ చదువుకుని, పొరపాటున చంద్రుడిని చూసినా భయపడాల్సిన అవసరంలేదు, దానివల్ల ఎలాంటి ఆపవాదూ రాదు. ఇందుకు ప్రత్యామ్నాయంగా శమంతకోపాఖ్యానం కథలో ఉండే 'సింహ ప్రసేన మవధీ సింహో జాంబవతా హతః! సుకుమారక మారోదీ తవ హ్యేష శ్యమంతకః!!' అనే శ్లోకాన్ని చదువుకోవాలి. తర్వాత శిరస్సుపైన ఎవరికి వారే అక్షింతలను వేసుకోవాలి. ఈ రోజున భగవంతుడిపైన స్థిరంగా మనస్సును లగ్నం చేసేందుకు ఇంట్లో ఉండాలనే నియమం వచ్చింది కానీ, పొరపాటున చంద్రుడిని చూసినా ఏమీ కాదు.

చవితి పూజలో పాలవెల్లిని అందరూ కట్టాలా?

వినాయక వ్రతంలో పాలవెల్లి తప్పనిసరి. పాలవెల్లి 27 నక్షత్ర మండలానికి ప్రతీక. భాద్రపద శుద్ధ చవితినాడు ఆకాశంలోని నక్షత్ర మండలంలో వినాయకమండలం, మూషిక మండలం వెలుగుతూ కనిపిస్తాయి. వాటికి నిదర్శనంగానే పాలవెల్లిని ఏర్పాటు చేయాలని చెబుతారు. వీలైనంతవరకూ వెదురుబద్దలతో తయారుచేసిన పాలవెల్లిని ఎంచుకోవడం శ్రేష్ఠం.

గణేశుని పూజలో గొడుగును కూడా చూస్తుంటాం. గొడుగుకు ఉన్న ప్రాధాన్యం ఏమిటి?

నిజానికి పురాణాల్లో గొడుగు ప్రస్తావన లేదు. ఈ మధ్య వచ్చిన జానపద కథల్లోనే గొడుగు గురించి కనిపిస్తుంది. ఓసారి వినాయకుడు నడిచివెళ్తుంటే... ప్రియదర్శి అనే భక్తురాలు స్వామి శిరస్సుపైన సూర్యరశ్మి పడటాన్ని చూసిందట. దానికి బాధపడిన ఆమె, గణపతికి నీడను కల్పించాలనే ఉద్దేశంతో ఛత్రంగా మారి సేవ చేసిందట. ఆమె భక్తికి వట్నుచ్చిన వినాయకుడు ఎప్పటికీ తన శిరస్సుపైన గొడుగురూపంలో ఉండిపొమ్మంటూ అనుగ్రహించడంతో గొడుగుగా మారిందట. అలాగే, స్వామిని అష్టద్రవ్యాలతో పూజించాలి. అవే... మోదకం, అటుకులు, పేలాలు, సత్తుపిండి, చెరకుగడ, ఎండుకొబ్బరి, నువ్వులు, పండ్లు.

కొందరు ఆ సంవత్సరం పూజించిన తాజా విగ్రహాన్ని ఇంట్లో ఉంచి, ఆ ముందు ఏడాది అర్చించిన విగ్రహాన్ని నిమజ్జనం చేస్తుంటారు. అలా చేయొచ్చా?

ఈ పద్ధతి ఉత్తర భారత దేశం – ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల ఎక్కువగా కనిపిస్తుంది. సిద్ధి–బుద్ధితోపాటు క్షేమాన్నీ–లాభాన్నీ ప్రసాదించే గణపతిని అలా ఉంచుకుంటే ఇల్లు కళకళలాడుతూ ఉంటుందని భావించి భద్రపరుస్తుంటారు. కానీ, అది సరైంది కాదు. మనం మూడు గణపతులను పూజిస్తాం. అంటే... ఆ రోజున తెచ్చుకునే వరసిద్ధి వినాయకుడి ప్రతిమతోపాటు పసుపుతో చేసిన మహా గణపతినీ, మనసులో ఆత్మరూపంలోని గణపతినీ అర్చిస్తాం. ఆత్మగణపతి మనలోనే ఉంటాడు కాబట్టి... ఆ స్వామిని నిరంతరం ధ్యానిస్తూ, పూజాదికాలు నిర్వహించిన వరసిద్ధి వినాయకుడిని నిమజ్జనం చేయాలి.

చవితినాడు మట్టి గణపతినే పూజించాలా?

నిజానికి మట్టి గణపతి ప్రస్తావన పురాణాల్లో కనిపించదు. శివ, స్కంద... ఇలా ఏ పురాణాలను తీసుకున్నా పసుపుతో చేసిన గణపతికి శిరస్సు తొలగించిన అనంతరం ఏనుగు శిరస్సును అతికించిన వృత్తాంతమే ఉంటుంది. కొన్ని పురాణాలు... శని దృష్టి సోకిన కారణంగా గణపతి శిరస్సు తొలగిపోయిందనీ, శ్రీమహావిష్ణువు ఏనుగు శిరస్సును ఖండించి తీసుకొచ్చి అతికించాడనీ పేర్కొంటున్నాయి. కాలంమారేకొద్దీ భారీ పరిమాణంలో వినాయకుడిని పూజించే పద్ధతి వచ్చింది. నిజానికి చవితినాడు గణపతిని పూజించి, పంచమినాడు ఉద్వాసన చెప్పాలి. అయితే పర్యావరణానికి ప్రాధాన్యం ఇస్తూ, మట్టితో శివుడి పార్థివలింగాన్ని తయారు చేసినట్లుగా, పసుపుతో గౌరీదేవి రూపాన్ని తీర్చిదిద్దినట్లుగా, గణపతిని కూడా– చెరువులో ఉన్న మట్టిని తెచ్చి సిద్ధంచేసి, పూజించి ఆ తర్వాత నిమజ్జనం చేసే సంప్రదాయం వాడుకలోకి వచ్చింది. దేహం శాశ్వతం కాదనే వాస్తవాన్ని గ్రహించి, ఆకారంపైన దృష్టి నిలప కుండా కేవలం జ్ఞానాన్ని స్వీకరించేందుకు ప్రయత్నించాలని చెప్పడమూ ఈ మట్టి ప్రతిమను పూజించడంలోని పరమార్థం.

## జూనియర్ హాకీ ఆసియా కప్.. భారత్‌కు డబుల్ ధమాకా

మొదటిపేజీ తరువాయి

మోఖి (చైనా): ఆసియా కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్ లో భారత మహిళల జట్టు, పురుషుల జట్టు స్వర్ణాలు సాధించాయి. చైనాతో జరిగిన ఫైనల్‌లో భారత మహిళా జట్టు 1–0 తేడాతో గెలుపొందింది. మ్యాచ్‌లో నమోదైన ఏకైక గోల్‌ను భారత క్రీడాకారిణి సానిక చంద్రకాంత్ మనే 17వ నిమిషంలో సాధించింది. భారత మహిళల జట్టు ఈ కప్‌ను గెలుచుకోవడం ఇది వరుసగా మూడోసారి కావడం విశేషం. 2023 ఎడిషన్‌లో దక్షిణ కొరియాను ఓడించి తొలి టైటిల్ సాధించిన భారత్.. 2024 ఎడిషన్‌లో చైనాను మట్టికరిపించి రెండోసారి విజేతగా నిలిచింది. తాజాగా ఆసియా కప్ ఛాంపియన్‌గా అవతరించిన భారత జట్టు జూనియర్ ప్రపంచ కప్‌లో స్థానాన్ని ఖరారు చేసుకుంది. హ్యాట్రిక్ కొట్టిన భారత అమ్మాయిల బృందానికి హాకీ ఇండియా నగదు ప్రోత్సాహం ప్రకటించింది. జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ఇస్తామని తెలిపింది.

### అబ్బాయిలు కూడా

ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత్ 4–1 తేడాతో కొరియాను ఓడించింది. భారత్ తరఫున అజిత్ యాదవ్ (9వ నిమిషం), అన్మోల్ (13వ), ప్రభ్‌దీప్‌సింగ్ (21వ), అషు మౌర్య (50వ) గోల్స్ చేశారు. కొరియా ఓటమి ఖాయమైన తర్వాత 54వ నిమిషంలో ఆ జట్టు ప్లేయర్ లీ మిన్–హ్యోక్ గోల్ చేశాడు. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా నాలుగో టైటిల్ కావడం విశేషం. గత మూడు ఎడిషన్లలో (2015, 2023, 2024) పాకిస్థాన్ ప్రత్యర్థి కాగా.. మూడుసార్లు చిరకాల ప్రత్యర్థిని భారత్ చిత్తుగా ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. అబ్బాయిల బృందానికి కూడా హాకీ ఇండియా జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.

## ఆపరేషన్ అరణ్య.. స్మగ్లర్లను పట్టుకున్న సిబ్బందికి పవన్ కల్యాణ్ అభినందన

మొదటిపేజీ తరువాయి

అన్నమయ్య: ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకొని, స్మగ్లర్లను పట్టుకున్న అటవీశాఖ సిబ్బందిని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. స్మగ్లర్లను పట్టుకునే క్రమంలో వారు గాయపడటం బాధాకరమన్నారు. అన్నమయ్య జిల్లా రొంపిచర్ల మండలం బొమ్మాయిపల్లి గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చేపట్టిన 'ఆపరేషన్ అరణ్య'లో భాగంగా విధులు నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది వాహనాన్ని శనివారం రాత్రి దుండగులు ఢీ కొట్టారు.ఈ ఘటనలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె.ప్రకాశ్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పి.రెడ్డి ప్రసాద్, కె.ప్రతాప్, డ్రైవర్ చరణ్ గాయపడినట్లు తెలుసుకున్న పవన్.. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గాయపడిన సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, చికిత్సకు అయ్యే మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇచ్చారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, సిబ్బంది పూర్తి స్థాయిలో కోలుకునే వరకు అటవీ ముఖ్య సంరక్షణాధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. అటవీ సంపదను దోచుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

## రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి: బ్రిక్స్ నేతలతో మోదీ

మొదటిపేజీ తరువాయి

గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాంక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సు లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

'ప్రపంచవ్యాప్తంగా నిరంతరం ఘర్షణలు పెరుగుతున్నాయి. ఆ ప్రభావం సామాన్యుల జీవితాలపై ప్రభావం పడుతోంది. సవాళ్లను సకాలంలో గుర్తించి, చర్యలు తీసుకోవడం ముఖ్యం. అంటువ్యాధుల ముందస్తు హెచ్చరిక వ్యవస్థపై బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. పరస్పర సహకారంతో ప్రపంచ దేశాలు మరింత అభివృద్ధి సాధించాలి. అయితే.. మన దేశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సమయంలో పర్యావరణానికి ఇబ్బంది కలిగించొద్దు. ఆ రెండింటిని పరస్పర విరుద్ధమైన లక్ష్యాలుగా చూడకూడదు. భారతీయ నాగరికత ఎప్పటినుంచో ప్రకృతిని తల్లిగా భావిస్తూ.. మానవాభివృద్ధికి, పర్యావరణానికి మధ్య సమతుల్యతను పాటిస్తోంది. ఇది భవిష్యత్తు తరాల పట్ల మన బాధ్యతను తెలియజేస్తోంది' అని మోదీ పేర్కొన్నారు.

### బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్..

అన్ని దేశాలు కలిసి, బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ (దీ=×జూ ఖీబఅ౧)ను ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ప్రతిపాదించారు. ప్రత్యేక స్టార్టప్ నిధులు ఉండడం వల్ల బ్రిక్స్ దేశాలలోని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తల మధ్య మరింత సహకారం పెరిగే అవకాశం ఉందన్నారు.

### జిన్‌పింగ్ సమక్షంలోనే.. అరుదైన ఖనిజాల అంశం..!

సాంకేతికతను, సంక్లిష్ట ఖనిజాలను చూపి బెదిరింపులకు పాల్పడటాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి చర్యలు సమష్టి వృద్ధికి అడ్డంకులు సృష్టిస్తాయని పరోక్షంగా చైనాను ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం చెలాయిస్తున్న నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అక్కడే ఉండడం గమనార్హం. కాగా ప్రపంచంలోని అరుదైన ఖనిజాలలో సుమారు 90శాతం చైనానే ప్రాసెస్ చేస్తుంది. ఈ ఖనిజాలు సోలార్ ప్యానెళ్ల నుంచి స్మార్ట్‌ఫోన్‌ల వరకు అన్నింటిలోనూ ఉపయోగిస్తారు. గతేడాది అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో.. ఈ అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిబంధనలను చైనా కఠినతరం చేసింది. తర్వాత ఆ ఆంక్షలలో కొన్నింటిని సడలించింది.

## ప్రధాని మోదీని కలిసిన స్కూల్ ఫ్రెండ్..

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీని ఆయన చిన్ననాటి స్నేహితుడు అస్గర్‌అలీ వోహ్రా ఇటీవల కలిశారు. భాజపా ఎమ్మెల్యే నరేంద్ర మెహతాకు సంబంధించిన బిల్డర్లు నకిలీ పత్రాలను ఉపయోగించి తన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని ఆయన మోదీతో చెప్పుకొని వాపోయారు. ఎన్నో దశాబ్దాలుగా తన భూమి కోసం పోరాటం చేస్తున్నా.. న్యాయం జరగకపోవడంతో ప్రధానిని ఆశ్రయించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వోహ్రా గుజరాత్‌లోని వడ్నగర్‌లోని బీఎన్ హైస్కూల్ లో చదువుకునే సమయంలోనే మోదీ కూడా అదే పాఠశాలలో విద్యను అభ్యసించారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్‌లోని భయందర్ ఈస్ట్‌లోని నవ్‌ఘర్ రోడ్డులో ఉన్న సుమారు 2,810 చదరపు మీటర్ల భూమిని 1989లో వోహ్రా కొనుగోలు చేశారు. 2011లో కొందరు బిల్డర్లు నకిలీ పత్రాలు తయారు చేసి, తన భూమిని రెండు భాగాలుగా విభజించారు. అందులో ఒక భాగాన్ని బిల్డర్స్ తమ పేరు మీద బదిలీ చేయించుకోగా.. మరో భాగాన్ని సెవెన్ ఎలెవెన్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ పేరుకు చెందినదిగా నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ సంస్థకు భాజపా ఎమ్మెల్యే నరేంద్ర మెహతాతో సంబంధం ఉంది.

రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి: బ్రిక్స్ నేతలతో మోదీ

దీంతో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ శాఖ అధికారులు సైతం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. 2015లో ఎఫ్ఐఆర్ దాఖలు చేసినా దాదాపు 11ఏళ్ల తర్వాత తాజాగా (2026) లో ఈ కేసులో కోర్టుకు నివేదిక సమర్పించిందని అన్నారు. తీరా చూస్తే.. 2025లో నిందితులు తనపై ఎదురు కేసు పెట్టినట్లు తెలిసిందని వాపోయారు. దీంతో మరోదారి లేక తన చిన్ననాటి స్నేహితుడైన మోదీతో తన బాధను తెలియజేయడానికి ప్రధాని నివాసానికి వచ్చినట్లు తెలిపారు. రాజకీయ నేతల బెదిరింపుల వల్లే అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోవట్లేదని.. దీనిపై సీబీఐతో విచారణ జరిపించి, తనకు న్యాయం చేయాలని వోహ్రా మోదీని కోరారు. మోదీ ఆయనకు న్యాయం జరుగుతుందని ధైర్యం చెప్పారు. ఈ నేపథ్యంలో వోహ్రాకు సంబంధించిన భూవివాదంపై ఈనెల 16న కోర్టులో విచారణ జరగనుందని అధికారులు వెల్లడించారు.

## తిరుమలలో ప్రైవేటు వాహనాలపై ఎలాంటి ఆంక్షలు లేవు: తితిదే

మొదటిపేజీ తరువాయి

తిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చే ప్రైవేటు వాహనాలపై ఆంక్షలు విధిస్తున్నట్లు, రోజూ 15 వేల వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని, తర్వాత వచ్చే వాహనాలను చెక్ పాయింట్ల వద్ద నిలిపివేస్తారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం తితిదే దృష్టికి వచ్చింది. ఇది పూర్తిగా అవాస్తవం అని, తిరుమలకు వచ్చే ప్రైవేటు వాహనాల సంఖ్యపై ఈ తరహా నిర్ణయాన్ని తీసుకోలేదని తితిదే వెల్లడించింది. సోషల్ మీడియాలో ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని తితిదే విజ్ఞప్తి చేసింది. ఆలయానికి సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలు, సమాచారాన్నిఅధికారిక ప్రకటనల ద్వారా మాత్రమే తెలియజేస్తుందని తితిదే పేర్కొంది. వాస్తవాలను నిర్ధరించుకోకుండా ఇలాంటి అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయడం భక్తులను అయోమయానికి గురిచేయడం సరికాదని తెలిపింది. తితిదే పేరిట తప్పుడు వార్తలు, అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు: నాగబాబు

మొదటిపేజీ తరువాయి



సీతానగరం: పర్యావరణానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఏపీ–గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు తెలిపారు. అడవులను రక్షించడంతోపాటు వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 2047 నాటికి రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకువెళ్తమన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అక్కడ ఉన్న కుంకీ ఏనుగులకు ఆహారం అందించి, వాటి పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# ఆదివాసీల్లో అవగాహన పెంచుతున్న తుడుం దెబ్బ

- జోరు అందుకున్న గ్రామ గ్రామ ప్రచారం
- త్వరలో తుడుం దెబ్బ మండల నాయకుడు వచ్చేనా
- 21కి సిద్ధమవుతున్న ఆదివాసీలు
- రాత్రింబవళ్లు కష్టపడుతున్న తుడుం దెబ్బ నాయకులు
- చట్టాలు హక్కులు సర్వం మా హక్కు

**ఖమ్మం సెప్టెంబర్ 13 95 న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని భద్రాచలం ఐపిఎల్ సెప్టెంబర్ 21వ తారీకు నాడు అన్ని సంఘాల ఆదివాసీ నాయకుల సమక్షంలో ముట్టడి చేయనున్నారు,

అందుకు సమాచార బదులు నిమిత్తం గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని తుడుం దెబ్బ నాయకులు జోరు ప్రసారాన్ని కొనసాగిస్తున్నారు, ఆదివాసులంతా మమేకమవ్వాలని ఐక్యతతో పోరాడితే కచ్చితంగా విజయం సాధిస్తామని ప్రోత్సహిస్తున్నారు,



ప్రధానంగా తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు బండారు సూర్యనారాయణ సమక్షంలో చలో ఐటిడిఏ ఆదివాసి మార్చ్ అనే వాల్ పోస్టర్లను గ్రామ గ్రామాన ఆవిష్కరిస్తున్నారు, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ 21కి కచ్చితంగా ప్రధానంగా యువత కదలాలని ఆదేశిస్తున్నారు, ఆత్మగౌరవ సాక్షిగా మొదలైన తుడుం దెబ్బ ఉద్యమం ఆగదని త్వరలోనే తుడుం దెబ్బ మండల ఆదివాసీ నాయకుని ఎన్నుకొని ఉన్నట్టు విశ్వాసనీయమైన సమాచారం కూడా బహిరంగ చర్చగా మారినది,

పార్కల గండి పాలకవర్గ సభ్యులను సంప్రదించి ఆయా



సందేశాలకు సదలింపులు చేశారు, మాజీ పాలకవర్గ సభ్యులు సలహాలు కూడా తీసుకొని ఆచరించారు, అంకంపాలెం గ్రామానికి చేరుకొని యువతకు భారీ స్థాయిలో ప్రచారాన్ని అందిస్తూ ముందుకు సాగారు, చీకటిని రైతన్న లెక్క చేయకుండా మాజీ ఎంపీటీసీ ఆధీనంలో ఇంటింటికి ప్రచారం చేశారు,

పట్వారి గూడెం పరిధిలో , ఎర్ర గుంపు సమీపంలో భారీగా చలో వైకిడియే ఆదివాసీ మార్చ్ అనే వాల్ పోస్టర్లు అత్యధికంగా ఉత్పన్నమయ్యాయి,

ఈ కార్యక్రమాన్ని బండారు సూర్యనారాయణ, పరిషికామారిస్, గడ్డం వెంకటేశ్వర్లు, కొమరం సుశీల, కొరస సాగర్, మోకాళ్ల గురుమూర్తి, తోడం గంగరాజు, కురం అర్జున్, తాటి రాము, వాడే భద్రం, తాటిచెందు తదితరులు ముఖ్య ఆదివాసీలుగా పాల్గొన్నారు,

# ములుగు జిల్లా హాస్టళ్లలో విద్యార్థుల ఆవేదన

- సమస్య బయటపడితేనే అధికారుల హడావుడి.. నిత్య పర్యవేక్షణ ఏదీ?
- ప్రతి హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని తల్లిదండ్రుల డిమాండ్

**ములుగు జిల్లా ప్రతినిధి (95 న్యూస్):**

ములుగు జిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సమస్యలు బయటకు వచ్చి విద్యార్థులు నిరసనకు దిగిన తర్వాతే అధికారులు స్పందిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు పర్యవేక్షణ లేకపోవడం వల్లే హాస్టళ్లలో సమస్యలు పునరావృతమవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

ఇటీవల ఏటూరునాగారం మండలంలోని ఓ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక చివరకు బయటకు వచ్చి నిరసన తెలిపిన ఘటన దీనికి ఉదాహరణగా నిలిచిందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విద్యార్థులు ఆందోళనకు దిగిన తర్వాతే అధికారులు హాస్టల్‌కు చేరుకుని విచారణ చేపట్టారని చెబుతున్నారు. సమస్యలు తలెత్తకముందే అధికారులు పర్యవేక్షణ చేస్తే ఇలాంటి పరిస్థితులు వచ్చేవి కావని వారు అభిప్రాయపడుతున్నారు.

**కనీస సౌకర్యాలపై ఆందోళన**

ఏటూరునాగారం మండలంలోనే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న గురుకుల, సాంఘిక సంక్షేమ,



గిరిజన సంక్షేమ, ప్రాథమిక హాస్టళ్లలో విద్యార్థులకు భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు, పడకలు వంటి కనీస సౌకర్యాలు అందుతున్నాయా అనే అంశంపై సమగ్ర పరిశీలన అవసరమని తల్లిదండ్రులు కోరుతున్నారు. కొన్ని హాస్టళ్లలో సౌకర్యాల కొరత ఉందన్న ఆరోపణలపై అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**సమస్య చెప్పేందుకు విద్యార్థుల్లో భయం?**

హాస్టళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులను వార్డెన్ లేదా ప్రిన్సిపాల్‌కు చెప్పేందుకు కొందరు విద్యార్థులు భయపడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను రహస్యంగా తెలుసుకునే విధానం ఉండాలని సూచిస్తున్నారు. "మీ సమస్యలు చెప్పండి.. మేమున్నాం" అనే భరోసా కల్పిస్తే విద్యార్థులు ధైర్యంగా తమ ఇబ్బందులను వెల్లడిస్తారని అంటున్నారు.



**వారానికి ఒకసారైనా ఆకస్మిక తనిఖీలు చేయాలి**

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ హాస్టల్‌ను సంబంధిత శాఖల అధికారులు కనీసం వారానికి ఒకసారైనా ఆకస్మికంగా తనిఖీ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. భోజనం నాణ్యత, తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పడకలు, విద్యార్థుల భద్రతతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా అనే అంశాలను పరిశీలించాలని కోరుతున్నారు.

ఏటూరునాగారం ఘటనతోనే పరిమితం కాకుండా ములుగు జిల్లా వ్యాప్తంగా హాస్టళ్ల పరిస్థితిపై సమగ్ర తనిఖీలు చేపట్టి, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థులు నిరసనకు దిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తు పర్యవేక్షణతో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మట్టి గణపతినే ప్రతిష్టిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శ్రీనిధి మహిళా ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బాపట్ల పుష్పలత పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (95 న్యూస్):**

వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని శ్రీనిధి మహిళా ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బాపట్ల పుష్పలత పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి, ప్రకృతిని కాపాడాలని ఆమె కోరారు. హెచ్ఎండిఏ సహకారంతో హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం (హైదరాబాద్ జిందాబాద్), శ్రీనిధి మహిళా ఫౌండేషన్, ప్రజాసంకల్పం స్వచ్ఛంద సంస్థ / ప్రజాసంకల్పం మీడియా ఆధ్వర్యంలో గత పదేళ్లుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని బాపట్ల పుష్పలత తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రామంతాపూర్ చిన్నచెరువు కట్ట కింద భరత్‌నగర్ క్రాస్‌రోడ్స్, ఆర్టీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన కల్పించేందుకు విస్తృతంగా అవగాహనా




కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆమె వెల్లడించారు.

ప్రతి సంవత్సరం హెచ్ఎండిఏ ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం (ఎజఖీ) సంస్థలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

**చెరువులను కాపాడుకోవడం మనందరి బాధ్యత**

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన గణపతి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల హుస్సేన్ సాగర్‌తో పాటు నగరంలోని చెరువులు, కుంటలు కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని బాపట్ల పుష్పలత అన్నారు. అందువల్ల పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా భక్తితో పాటు ప్రకృతిని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు.

"వినాయకుడిని భక్తితో పూజిద్దాం.. మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం.. చెరువులను, ప్రకృతిని కాపాడుకుందాం" అని ఆమె ప్రజలకు సందేశం ఇచ్చారు.

నగరంలో వైభవంగా నిర్వహించుకునే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో, అపార్ట్‌మెంట్లలో, కాలనీలు, బస్తీల్లో సామూహికంగా మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణహితమైన వినాయక చవితిని జరుపుకోవాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ రాలపల్లి కుసుమ మేడం, సరిత, ప్రజావాణి సంస్థ ఫౌండర్ ఎర్రం శ్రీనివాస్, రవీందర్ రావు, పోలిశెట్టి సత్యనారాయణ, ముదిగొండ శివ ప్రసాద్, సాయి వర్ధన్, మండల శివకుమార్, వెంకటేష్, బాపట్ల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.ఇది పత్రికా వార్తలా కనిపించేలా, అదే సమయంలో "మట్టి గణపతి---పర్యావరణ పరిరక్షణ" సందేశం బలంగా వచ్చేలా రూపొందించాను.

# వనపర్తి జిల్లా ఆదివాసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అబ్జర్వర్ శ్రీను నాయక్.....

- వనపర్తి జిల్లా ఆదివాసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి.
- కాంగ్రెస్ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ.

**95 న్యూస్ /సెప్టెంబర్ 13/షాద్ నగర్**

ఈరోజు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివాసి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి కాంగ్రెస్ వనపర్తి జిల్లా అబ్జర్వర్ శ్రీను నాయక్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల నియామకలతో పాటు మండల అధ్యక్షులు నియామకాలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో ఆదివాసి కాంగ్రెస్ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పునర్నిర్మానం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాలకు చేరవేయాలని సూచించారు.



సంక్షేమ రథసారథి మన జిల్లా బిడ్డ అయిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పనిచేయాలని నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈనెల 17వ తేదీన నిర్వహించబోయే వనపర్తి జిల్లా స్థాయి ఆదివాసి కాంగ్రెస్ సమావేశానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అదేవిధంగా జిల్లా



అధ్యక్షులకు మండల అధ్యక్షులకు ఆసక్తి కలవారు దరఖాస్తులను పెట్టుకోవాలని సూచించారు. ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ మాజీ ఎస్టిడిసిసి సర్పంచ్ వాలేనాయక్ సర్పంచ్ మురళి నాయక్ సర్పంచ్ శ్రీనివాసులు నాయక్ సర్పంచి సర్పంచ్ జాంగిర్ బాబు నాయక్ జయరాం నాయక్ నాగరాజు నాయక్ ఇంగ్లీష్ నాయక్ సునీల్ నాయక్ రతన్ నాయక్ మల్లేష్ నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు....

# షాద్‌నగర్ 24వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రారంభం

- మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..
- ప్రత్యేక చొరవ చూపిన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్..





**షాద్‌నగర్ /సెప్టెంబర్ 13/ 95 న్యూస్**

షాద్ నగర్ టౌన్: పట్టణంలోని 24వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు త్వరలోనే శాశ్వత విముక్తి లభించనుంది. కాలనీల్లో నిలిచిపోతున్న మురుగునీటి సమస్యను పారద్రోలే లక్ష్యంతో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రత్యేక చొరవతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వార్డులో పర్యటించి సమస్య తీవ్రతను స్వయంగా పరిశీలించిన అనంతరం తక్షణమే నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 24వ వార్డులోని దాబా వెంకటరెడ్డి ఇంటి నుంచి సక్కటి వెంకటేష్ ఇంటి వరకు నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..**

మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని చైర్మన్ బసవేశ్వర్ స్పష్టం చేశారు. 24వ వార్డులో ప్రారంభించిన పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి భవిష్యత్తులో మురుగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభిస్తుండటంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు కిట్టు సోలిపూర్ శ్రీశైలం బ్యాంక్ నీలమ్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# భాశీసేఫ్ 13వ రాష్ట్ర మహాసభన విజయవంతం చేద్దాం



**95 న్యూస్**

ఛలో జగిత్యాల బాంసేప్ 13 వ రాష్ట్ర మహా సభను విజయవంతం చేదాం ఆదివారం పరిగి లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ చేయటం జరిగింది. 2027లో జరుగే కులగణ న లో ఓ.బి.సి కాలం ను ప్రవేశ పెట్టాలి జనగణన చేసి కులాల వారీగా లెక్కలు తీయాలి. జనాభా ప్రతిపదికన వారికీ భాగం ఇవ్వాలి అని అన్నారు.ఓటు హక్కును జీరో చేస్తున్నా ఆధునిక మానుధర్మ శాస్త్రం అయినా ఈ.వి.ఎమ్ మిషన్ లను తొలగించి బ్యాలేట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించి ఓటు హక్కును కాపాడుకుందామన్నారు. ఈకార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు కోళ్ల జనార్దన్ గౌడ్, పాత్లావత్ గట్ట్యా నాయక్ బహుజన్ ముక్తి పార్టీ బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పరిగి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్,తెలంగాణ ఉద్యమకారులు రామన్న మాదిగ,డి.బి.ఎఫ్ రాష్ట్ర నాయకులు నర్సింలు, మూడవత్ రవీందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతకు పీఠం.. రుచులకు పట్టం - 'మహీ కేఫ్' ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**నందిగామ బైపాస్‌లో నోరూరించే రుచులు.. 'మహీ రెస్టారెంట్ ఊ కేఫ్. ప్రారంభం!**

**షాద్‌నగర్.నందిగామ/సెప్టెంబర్ 13/95 న్యూస్**

షాద్ నగర్: నందిగామ మండలం సీడీ తండా సమీపంలోని బైపాస్ రహదారిపై భోజన ప్రియుల కోసం (మహీ రెస్టారెంట్ ఊ కేఫ్) ఘనంగా అందుబాటులోకి




వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త రంజిత్ సింగ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌ను ఆదివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకునేలా నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలను ప్రజలకు సరసమైన ధరలకే అందించాలని నిర్వాహకులకు సూచించారు. జాతీయ రహదారి వినియోగదారులతో పాటు స్థానిక ప్రజలకు ఈ కేఫ్ ఒక మంచి అనుభూతిని ఇస్తుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి. కొత్తూరు మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్. మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్. మాజీ కౌన్సిలర్లు రాజేందర్ గౌడ్. యాదయ్య. మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి.

# మట్టి వినాయక ప్రతిమలతోనే పర్యావరణ పరిరక్షణ

- గ్రీన్ ఎర్త్ సొసైటీ రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ...
- ఏళ్లుగా ఉచితంగా పంపిణీ చేస్తున్నాం సొసైటీ అధ్యక్షులు బాలినేని సత్యనారాయణ





పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం భజన మందిరం రోడ్డులో ఉచిత మట్టి వినాయక ప్రతిమలతో పాటు మొక్కలను పంపిణీ చేశారు. భారీ పరిశ్రమల కాలుష్యంతో పాల్వంచ ప్రాంతంలో పర్యావరణం దెబ్బతింటున్న నేపథ్యంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, అధిక శబ్దం కలిగించే డీజేల వినియోగానికి దూరంగా ఉండాలని నిర్వాహకులు సూచించారు.గ్రీన్ ఎర్త్ సొసైటీ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ.. "మట్టి విగ్రహాల వైపే అడుగు వేద్దాం.. పర్యావరణ అనుకూల ప్రతిమలతోనే పూజిద్దాం.. ప్రకృతిని మనమే కాపాడుకుందాం" అని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా 2012 నుంచి 2026 వరకు ఉచిత మట్టి వినాయక ప్రతిమలతో పాటు మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ఆలయ ప్రాంగణం లో కదంబం మొక్కనీ ప్రకృతి ప్రేమికుడు వండర్ కిడ్ ఇంగ్లాండ్ బుక్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ విశ్వమిత్ర చౌహాన్, సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ లు కలిసి మొక్కని నాటారు,అనంతరం చైర్మన్ బాలినేని సత్యనారాయణ మాట్లాడుతూ విపరీత సౌండ్ వద్దని నీటి వనరులు ధ్వంసం చేయవద్దని పిలుపునిచ్చారు , ఈ కార్యక్రమం లో జేఏసీ చైర్మన్ వీరు నాయక్, పసుమర్తి రాము, ఎడ్లపల్లి శ్రీనివాస్,అనిల్ ఇస్లావత్, రవి నునావత్, మూడ్ జయరాం, ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్,తేజవత్ వెంకట్, దుర్గాప్రసాద్, పట్టాభి రామారావు, కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి,విరభద్రం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల. భవిష్యత్తు ఉంటుంది..



.సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు పంకజ్ సింగ్, మనేందర్ పాల్ సింగ్, ఇండియా కోచ్లు డాక్టర్ మాక్స్వెల్, డాక్టర్ ఎంకే పాషా సైకిలింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 12, 13 తేదీలలో హైదరాబాద్ బండ్లగూడ నాగోల్ లో 8 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల మధ్య గల బాల బాలికలకు జరిగిన ప్రథమ క్యాడేట్ జాతీయస్థాయి సైక్లింగ్ రోడ్డు ఛాంపియన్షిప్ 2 కి.మీ. సైకిల్ పోటీలలో ఇండియా లోని 16 రాష్ట్రాల నుండి 356 మంది బాలబాలికలు పాల్గొన్న పోటీలలో, మన నారాయణపేట జిల్లా నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఎం. ఆద్య , 8 వ, స్థానం (రాయికోడ్), , బి సాయి ప్రణతి రెడ్డి 7వ. స్థానం, బి. రితిక రెడ్డి 10 వ స్థానం (నర్వ), కలాల్ సాహస గౌడ్ 12వ స్థానం, కలాల్ సామ్య 13వ స్థానం (గురు లింగంపల్లి,) నంగి కుమార్ 6 వ స్థానం .(కున్సి) పాల్గొని, మంచి క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి సైక్లింగ్ సర్టిఫికెట్స్ పొందినట్లు బి.గోపాలం తెలిపారు. బి.గోపాలం మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా నారాయణపేట జిల్లా నుండి ప్రథమ జాతీయ స్థాయి సైకిల్ పోటీలలో 6 మంది చిన్నారి బాలబాలికలు పాల్గొని, ప్రశంసా పత్రాలు పొందడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, మల్లేష్, పి ఈ టి త్రివేణి, కలాల్ రమేష్ గౌడ్, పార్వతమ్మ, రమేష్ రెడ్డి, విజయ్ కుమార్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఖమ్మం-RR బ్రాంచ్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు




ఖమ్మం నగరంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ (ఖమ్మం-== బ్రాంచ్) లో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణను చాటిచెప్పే విధంగా పర్యావరణ హిత () మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వినాయక చవితి వేడుకలను యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య గారు, చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ గారు, ఐ+వీ చేతన్ మధుర్ గారు,ప్రిన్సిపాల్ రవి గారు, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ గౌతమి గారు, ప్రీ ప్రైమరీ ఇంఛార్జ్ స్వాతి గారు, ప్రైమరీ ఇన్చార్జి పుష్ప గారు, డీన్ చీ‌ఎ= గారు, ప్రైమరీ కోఆర్డినేటర్ ఉష ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో హాజరై, వినాయక శ్లోకాలు, భక్తి పాటలు మరియు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. వినాయక చవితి పండుగ విశిష్టతను, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలతో పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## ఖైరతాబాద్ బడా గణేష్, బాలాపూర్ గణేష్ మండపాలను సందర్శించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

- తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వినాయక ఉత్సవాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో వినాయక ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా, విద్యుత్ భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు.ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ప్రముఖ ఖైరతాబాద్ బడా గణేష్ మండపాన్ని సీఎండీ సందర్శించి విద్యుత్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో సమావేశమై విద్యుత్ సరఫరా, బ్యాకప్ వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన విధానం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గారితో సమావేశమైన సీఎండీ, మండప

## పోమాల అంబేద్కర్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్

**చించోడు గ్రామ నివాసి కి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా**

**95 న్యూస్ /సెప్టెంబర్ 13/షాద్ నగర్**




షాద్ నగర్: ఫరూక్ నగర్ మండలంలో చించోడు గ్రామానికి చెందిన పోమాల అంబేద్కర్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ డిగ్రీ పట్టాను అందుకున్నాడు. ఈనెల 8న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఠాగూర్ ఆడిటోరియంలో 85వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ ఛాన్స్ లర్, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా భారత్ బయోటెక్ చైర్మన్ ఎం కృష్ణ ఎల్లా మరియు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్, ప్రొఫెసర్ ఎం కుమార్ గార్ల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అంబేద్కర్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సభావత్ రవి గారి పర్యవేక్షణలో దళిత్ ఎంపవర్మెంట్ ఇన్ రూరల్ ఏరియా ఈ కేస్ స్టడీ ఆన్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన చేశాడు. ఈ పరిశోధన అంశం భారత జాతీయ సంస్థ అయినా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ నుంచి కూడా డాక్టరల్ ఫెలోషిప్ ని కూడా పొందాడు. ఇది అతని పరిశోధనకు ఎంతో తోడ్పడింది. ఈ పరిశోధన అంశానికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ డిగ్రీని ప్రధానం చేసింది. ఉన్నత విద్యలో డాక్టరేట్ పట్టాను సాధించినందుకు స్నేహితులు, కుటుంబాస్తులు , గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి

**చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్**

**95 న్యూస్ పరిగి**



వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పరిగి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ అన్నారు.ఆదివారం దాసాంజనేయ స్వామి దేవాలయంలో రజిత వెంకటేష్ ఉచితంగా మట్టి గణపతి లను పంపిణీ చేశారు.రజిత వెంకటేష్ మాట్లాడుతూ...పండుగలు పర్యావరణానికి మేలు చేసే ఆలోచనతో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మండపాలలో ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు,కౌన్సిలర్ లక్ష్మి చంద్రయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి,కౌన్సిలర్ లక్ష్మీ చంద్రయ్య,నాయకులు గనిమోని శ్రీనివాస్,బుర్కని బాలు,రాజేందర్, మహిళా కాంగ్రెస్ నాయకులు సురేఖ రెడ్డి,లక్ష్మి రాంచెంద్ర రెడ్డి, నివాస్ చారి మల్లేష్,గణేష్, వంశీ, సిద్దు,శ్రీకాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ సంక్షేమ సంఘం భవన స్థలాన్ని కేటాయించండి..

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు షాద్‌నగర్ నాయిబ్రాహ్మణుల వినతి..





**షాద్‌నగర్/ సెప్టెంబర్ 13/ 95 న్యూస్**

షాద్ నగర్: షాద్‌నగర్ నియోజకవర్గంలో నాయిబ్రాహ్మణ సంఘానికి సంఘ భవన స్థలాన్ని కేటాయించి గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ నాయిబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం (షాద్‌నగర్ శాఖ) ప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారిని కోరారు. అనంతరం

నూతన కమిటీ పరిచయ కార్యక్రమంలో భాగంగా నాయిబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని సమర్పించారు.

వినతిపత్రం ముఖ్యాంశాలు

హామీ నెరవేర్చండి...

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గతంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సమయం నుండి నాయిబ్రాహ్మణులమంతా ఆయన వెంటే ఉన్నామని. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నాయిబ్రాహ్మణుల సంక్షేమ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారని గుర్తుచేశారు.

ఇచ్చిన హామీ అమలు కోసం గత ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్నామని నియోజకవర్గ నాయిబ్రాహ్మణుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని త్వరగా కేటాయించాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు.

కృతజ్ఞతలు తెలియజేస్తూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు నాయిబ్రాహ్మణ కుల సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయిబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం షాద్‌నగర్ శాఖ అధ్యక్షులు గద్వాల బాలరాజ్. ప్రధాన కార్యదర్శి మందుల రమేష్ బాబు.వర్కింగ్ ప్రెసిడెంట్ దేవునిపల్లి బసప్ప. ఉపాధ్యక్షులు మందార నర్సింలు. ముత్యాల రామలింగం. మహిళా కార్యదర్శి ఆర్ జ్యోతి. కోశాధికారి పసుపుల శ్రీనివాస్. తక్కశిల వెంకట ముని. సురేష్. పుష్ప. తక్కశిల పావని. వెంకటేష్. విజయ్ ప్రకాష్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయం వద్ద భక్తులకు ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 ( 95 న్యూస్ )**

బౌద్ధనగర్ నల్ల పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో కోట కదరా రాజు గారి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కోట కదరా రాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీశైలం యాదవ్, సురేందర్, అనురాధ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

# ఖైరతాబాద్ బడా గణేష్, బాలాపూర్ గణేష్ మండపాలను సందర్శించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

**●తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వినాయక ఉత్సవాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష**

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో వినాయక ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా, విద్యుత్ భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ప్రముఖ ఖైరతాబాద్ బడా గణేష్ మండపాన్ని సీఎండీ సందర్శించి విద్యుత్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో సమావేశమై విద్యుత్ సరఫరా, బ్యాకప్ వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన విధానం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గారితో సమావేశమైన సీఎండీ, మండప పరిసరాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు), ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా వ్యవస్థలు, అత్యవసర బ్యాకప్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వినాయక ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జన ఊరేగింపుల వరకు విద్యుత్ వ్యవస్థలను 24 గంటల పాటు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని, అవసరమైన చోట అదనపు సిబ్బందిని



నియమించామని తెలిపారు. ఖైరతాబాద్ మండపం వద్ద విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భారీగా తరలివచ్చే భక్తుల దృష్ట్యా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండప పరిసర ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు, కనెక్షన్లు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం సీఎండీ బాలాపూర్ గణేష్ మండపాన్ని సందర్శించి అక్కడి విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీ కల్లెం నిరంజన్ రెడ్డి, ఇతర కమిటీ సభ్యులతో సమావేశమై ఉత్సవాల సందర్భంగా విద్యుత్ సరఫరాకు సంబంధించిన అవసరాలు, స్థానిక పరిస్థితులను తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. బాలాపూర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ కనెక్షన్లు, భద్రతా ప్రమాణాలు, అత్యవసర స్పందన వ్యవస్థలను పరిశీలించిన సీఎండీ, వినాయక ఉత్సవాలు ముగిసే వరకు ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించుకునేలా కమిటీ సభ్యులకు సూచించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు అవసరమైన ఉచిత విద్యుత్ కనెక్షన్లు, ప్రత్యేక విద్యుత్ ఏర్పాట్లు, అత్యవసర సిబ్బంది నియామకం, 1912 కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ వంటి చర్యలు చేపట్టామని సీఎండీ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉత్సవాలు ప్రశాంతంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగేలా టీజీఎస్పీడీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ డా. ఎన్. నరసింహులు, సీఈ కరుణాకర్ బాబు, సీఈ గోపయ్య, డీఈ సైఫాబాద్ గోపి, డీఈ గోపాలకృష్ణ, ఏఈ లక్ష్మయ్య, సివిడి హరి సింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, టీజీఎస్పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

# 1.33 లక్షల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన హెచ్ఎండీఏ

గణేష్ ఉత్సవాల సందర్భంగా పర్యావరణహిత విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఉద్దేశంతో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) 1,33,000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసింది. సెప్టెంబర్ 13, 2026 నాటికి హెచ్ఎండీఏ మొత్తం 1,33,000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసింది. ఇందులో 8 అంగుళాల పరిమాణం గల 80,000 విగ్రహాలు, 1 అడుగు పరిమాణం గల 53,000 విగ్రహాలు ఉన్నాయి. భక్తులు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గణేష్ ఉత్సవాలను బాధ్యతాయుతంగా నిర్వహించేందుకు, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించేందుకు ప్రోత్సహించడమే మట్టి వినాయక



విగ్రహాల పంపిణీ ప్రధాన ఉద్దేశం. ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, పర్యావరణహిత విధానాలను పాటించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు హెచ్ఎండీఏ పలు కార్యక్రమాలను చేపడుతోంది. పజలు, భక్తులు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని హెచ్ఎండీఏ విజ్ఞప్తి చేసింది. తద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించడంతో పాటు హైదరాబాద్ నగరాన్ని మరింత హరిత, పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరింది.

# సభను నడపాలనే చిత్తశుద్ధి లేదు

**●...శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి ...**

...కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం ,డొల్లతనం మండలి సమావేశాల్లో బయట పడిందనీ ధ్వజమెత్తారు
..సభను నడపాలనే చిత్తశుద్ధి లేదని తేలిపోయింది
..ప్రభుత్వ అవసరాల కోసం సభ జరిపిందని
..హామీల అమలు పై చిత్తశుద్ధి కనిపించలేదన్నారు
..మేము నిర్బంధించబడ్డామా అనే అనుమానం కలిగింది
..నేను స్పీకర్ గా కూడా పనిచేశాను
..ఉమ్మడి రాష్ట్రం లో కూడా ఇంతటి పోలీసు బలగాల మోహరింపు లేదనీ
..లోపల మార్షల్స్ మోహరించారు
..ఛైర్మన్ మా వైపు చూడలేదు
...లైవ్ ప్రసారాల్లో కూడా మాపై వివక్ష కొనసాగిందనీ వివరించారు
..మేము మాట్లాడినపుడు కూడా సరిగా చూపలేదు
..మా ప్రశ్నలకు మంత్రుల సమాధానాలు సరిగా లేవు
..బీ ఏ సీ లో జరిగిన నిర్ణయాలకు విలువ లేదు
...ఆరు రోజుల్లో ఏ ఒక్క షార్ట్ డిస్కషన్ సరిగా జరగలేదు
...బిల్లుల ఆమోదానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది
...ప్రతిరోజూ వాయిదా తీర్మానాలు ఇచ్చాము ..ఆరు రోజుల్లో ఆరు వాయిదా ప్రతిపాదనలు చేశాం .అన్నీ తిరస్కరించారనీ
...20 అంశాలు మేము చర్చకు ప్రతిపాదించినా ప్రభుత్వం పట్టించుకోలేదు
..వెయ్యి రోజుల పాలన లో ఏమీ చేయలేదు కనుక చర్చకు భయపడిందన్నారు
..ప్రభుత్వం దుర్మార్గం గా భాధ్యతరాహిత్యం గా వ్యవహరించింది
..సీఎం రేవంత్ రెడ్డి మండలి జరిగిన తీరుకు క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు
..అసెంబ్లీ బయట మా ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీల ను పోలీసులు అడ్డుకోవడం కుట్ర
..నేను పింక్ టీ షర్ట్ వేసుకున్నా నన్ను సభ లోనికి వెళ్ళ నివ్వలేదనీ
...ముందస్తు ప్రణాళిక లో భాగం గానే మమ్మల్ని మొదటి రోజు సభ లోకి రానివ్వలేదు
..మా ఇద్దరు సభ్యులను చర్చ లేకుండానే సస్పెండ్ చేశారనీ మండిపడ్డారు
...ఓటింగ్ జరిగితే పార్టీ మారిన ఎమ్మెల్సీ ల పై వేటు పడుతుందని మూజు వాణి ఓటు తో సస్పెండ్ చేశారు
...మూడు నిమిషాల్లో సస్పెన్షన్ ప్రక్రియ ముగించారు
..సభ హుందాతనాన్ని వమ్ము చేశారనీ ఆరోపించారు
..ఎన్ని రోజులైనా సభ జరుపుతామనీ ,ఏ సమస్యనైనా చర్చిస్తామని చెప్పిన పాలకపక్షం పారి పోయింది
..క్యూర్ బిల్లు 463 పేజీలు ఉంది ..సభ్యులకు ఆ బిల్లును చదువుకునే సమయం ఇవ్వకుండానే చర్చ పెట్టారన్నారు
..క్యూర్ బిల్లును సెలెక్ట్ పంపాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం వినలేదు
..నిన్న క్వశ్చన్ అవర్ ను నాలుగున్నర గంటలు జరిపారు .ఇదే నా పద్ధతి
..అధికార పక్షం ,మంత్రులకు అనుకూలంగా చైర్మన్ వ్యవహరించారు .మా గొంతు నొక్కారు
...ప్రభుత్వానికి ఛైర్మన్ పలు సూచనలు చేయడం అభినందనీయం అని తెలిపారు
..అలాంటి చైర్మన్ ప్రజాసమస్యలు చర్చించాలని ప్రభుత్వానికి చెప్పక పోవడం శోచనీయం అని
..ఢిల్లీ కి మూటలు భూ అక్రమణలే సీఎం కు ప్రాధామ్యాలు గా మారాయి



...పద్దెనిమిది గంటలు పని చేస్తున్నా అనే సీఎం ఏ ఒక్క మంచి పనైనా చేశారనీ విమర్శించారు
....ఎమ్మెల్సీ సురభి వాణి దేవీ ....
...మా మహిళా ఎమ్మెల్యేలకు ఘోరమైన అవమానం జరిగింది అని
..ఇక్కడ న్యాయం జరగపోతే ఢిల్లీకి వెళ్ళాం .అది తెలంగాణ కు అవమానం కాదా ?
..40 మంది ప్రజా ప్రతినిధుల చుట్టూ 500 మంది పోలీసులను మోహరిస్తారా ?
..ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలకు ఇచ్చే గౌరవం ఇదేనా ?
..463 పేజీలున్న బిల్లు ఇచ్చి చదువుకునే టైమ్ ఇవ్వరా ?
..చైర్మన్ బిల్లు ప్రవేశ పెట్టినట్టు ప్రకటించిన తర్వాత క్యూర్ బిల్లు కాపీలను మాకు అందజేశారనీ తెలిపారు
..మానవ మాత్రులకు నిమిషాల్లో 463 పేజీలు చదవడం సాధ్యమా ?
..అంత ప్రాధాన్యం ఉన్న బిల్లును మమ అనిపించారు
..ప్రహసనం లా మండలి జరిగిందనీ గుర్తు చేశారు
.....ఎమ్మెల్సీ దేశ పతి శ్రీనివాస్ ...
..అనేక ఆంక్షలు ఉన్నా దొరికిన కొద్ది సమయాన్ని మండలిలో వాడుకున్నాం
..శాసన మండలిని ధూమ్ ధామ్ కు వేదికగా మార్చుకున్నాం అని తెలిపారు
..వెయ్యి రోజుల పాలన పై సభల్లో చర్చిస్తామని సీఎం ఎందుకు పారిపోయారనీ మండిపడ్డారు
..కృష్ణా జలాల్లో అన్యాయం పై ఎందుకు చర్చించలేదు
..హామీల అమలు పై చర్చ జరగలేదు
..సాధించిన విజయాలు లేవు కనుక పాలకపక్షం మాతో సంఘర్షణాత్మక వైఖరి అవలంభించారన్నారు
..కేసీఆర్ మొదటి కేబినెట్ లోనే 43 నిర్ణయాలు తీసుకున్నారు
..రేవంత్ రెడ్డి ప్రజలకు మేలు చేసే ఒక్క మంచి నిర్ణయమైనా తీసుకున్నారా ?
..బూతులు తప్ప రేవంత్ ప్రజలకు ఏం ఇచ్చారు
..కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తే ఇపుడు సీఎం గ్రామం లోనే కరెంటు కోసం ఉద్యమిస్తున్నారనీ
..సలకాలు గాల్చి వాతలు ఎవరికి పెట్టాలి రేవంత్ రెడ్డి ?హామీలు నెరవేర్చని నీకు కాదా ?
..అన్ని విలువలు దిగజార్చి ప్రగతి పునాదులు ధ్వంసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు
..కంచెలు లేని పాలన అన్నావ్ ..సభ్యుల సస్పెన్షన్లు ఉండవు అన్నావ్ ..ప్రజాస్వామ్యం ఏడో గ్యారంటీ అన్నావ్ ..ఏమయ్యాయి రేవంత్ రెడ్డి
..రేవంత్ రెడ్డి ది విజన్ లేని పాలనే కాదు .వజన్ లేని పాలన కూడా
..పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు నులమడం పై మా గోరటి వెంకన్న శ్రవణ్ గట్టిగా నిలదీశారు
..వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టమని ప్రభుత్వం తో చెప్పించగలిగాం అని పేర్కొన్నారు
...తెలంగాణ ఉద్యమ కారులకు కొండంత అండగా ఉన్న హరీష్ రావు పై ఉద్యమం తో సంబంధం లేని వారు మాట్లాడతారా
..డబ్బు ఉన్న మదం తో మాట్లాడుతున్నారనీ
..దొర పోకడలు మీ హావభావాల్లోనే కనిపిస్తున్నాయి
..ఉద్యమ కారులు మీ లాంటి వాళ్ళు ఉద్యమం లో రాకపోవడం వల్ల తెలంగాణ బిడ్డలు చనిపోయారనీ ఆరోపించారు
...ఉద్యమానికి యవ్వనాన్ని వారి జీవితాన్ని ధార పోసిన వ్యక్తుల గురించా మాట్లాడేది ?
..ఒక్క సారి అధికారం వస్తే ఇన్ని కుట్రలా ?
..తెలంగాణ చరిత్ర ను మార్చడం ఎవ్వరికీ సాధ్యం కాదనీ
..సమస్యలు తెచ్చిపెట్టడం తప్ప కాంగ్రెస్ వాళ్ళు ఏం సాధించారు ?
..తెలంగాణ లో లేని సంఘర్షణలు సృష్టించకండి
..సూర్యుడి మీద ఉమ్మి వేస్తె వారి మీదే పడుతుందనీ విమర్శించారు
..కేసీఆర్ ఇంటి మీదకే దాడికి వెళతారా ?ఇంత కన్నా దుర్మార్గం ఉంటుందా ?
..రేవంత్ పతనం మొదలైందన్నారు
.....ఎమ్మెల్సీ ఎల్ .రమణ ....
...సాంకేతికంగా సభ నిర్వహించాలి కనుక నిర్వహించాలి అన్నట్టు సమావేశాలు నడిపారన్నారు
...సమావేశాల ప్రారంభం రోజున అసెంబ్లీ గేట్ 3 దగ్గర పోలీసులు ప్రవర్తించిన తీరు దుర్మార్గం అని తెలిపారు
..మా సభ్యుల పై జరిగిన అమానుషం పై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయనీ
..మా ఎమ్మెల్యేల పై లైంగిక వేదింపుల కేసు పెట్టడం ప్రజాస్వామ్య చరిత్ర లో చీకటి రోజు
..కేసీఆర్ ఇంటి మీద దాడికి పిలుపునివ్వడం దుర్మార్గమైన చర్య అని
..కేసుల మీద కేసులు పెట్టి ప్రతిపక్షాన్ని వేధించారు
..సభను ప్రశాంతంగా నడపాలనే ఆలోచన ప్రభుత్వానికి మొదటి నుంచి లేదు కనుకే .పోలీసులను వాడుకుని మాపై దారుణాలకు ఒడి గట్టారనీ అన్నారు
..మా ఇద్దరు సభ్యులను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం
..ఎమర్జెన్సీ ని తలపింప జేసేట్టు ప్రవర్తించారనీ
..రేవంత్ పాలన చీకటి పాలన
..ఎన్ని అడ్డంకులు సృష్టించినా మా పోరాటం ఆగదనీ పేర్కొన్నారు
..ఫ్లాష్ సర్వే పేరిట రేవంత్ ప్రజలను మభ్యపెడుతున్నారు
..క్షేత్ర స్థాయిలో రేవంత్ పాలన కు పది శాతం మంది ప్రజలు కూడా మద్దతు నివ్వడం లేదు
..కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారన్నారు

## 2.545 కేజీల గంజాయి పట్టివేత..

హైదరాబాద్ సెప్టెంబర్ 13 జన తెలంగాణ



మాదాపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒరిస్సా ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్న 2.545 కేజీల గంజాయిని పట్టుకున్నారు. డిడిఎఫ్ కుత్బుల్లాపూర్ మరో కేసులో 270 గ్రాముల గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసుల్లో ప్రదీప్ గూగల్, షరీఫుల్ అనే ఇద్దరినీ అరెస్ట్ చేసి కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

## శంషాబాద్ ప్రాంతంలో గోవా కర్ణాటక బస్సుల తనిఖీలు..

రాజేంద్రనగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శంషాబాద్ ప్రాంతంలో గోవా కర్ణాటక ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి బస్సులను తనిఖీలు చేశారు. షాపూర్ గేట్ వద్ద బస్సులను అన్నింటిని తనిఖీలు చేసిన గంజాయి మద్యం బాటిళ్లు ఏమి పట్టుబడలేదు. ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

## ఫ్యూచర్ సిటీలో భారీగా బెల్లం పట్టివేత..



ఫ్యూచర్ సిటీలో లోని ఎక్సైజ్ స్టేషన్ ఇబ్రహీంపట్నం పరిధిలో ఎక్సైజ్ పోలీసులు ఒక ఇంట్లో నిల్వచేసిన 1860 కేజీల బెల్లం 1160 కేజీల ఆలయంలో స్వాధీనం చేసుకున్నారు.
పట్టుకున్న బెల్లం ఆలం విలువ రూ. 3 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు. ఈ నిల్వచేసిన బెల్లం ఎవరిదైన విషయంపై ఎక్సైజ్ పోలీసులు విచారణ ప్రారంభించారు.

## 580 గ్రాములు గంజాయి పట్టివేత..



గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్నపూర్ణ టెంపుల్ కార్వాన్ రోడ్ లో గంజాయి అమ్మకాలు జరుపుతున్న వ్యక్తిని ఎస్టిఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ కేసులో 580 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అమ్మకాలు జరుగుతున్న రాజేందర్ సింగ్ (38) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. గంజాయిని నిందితుని గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్ టి ఎఫ్ ఎ టీం సి ఐ నాగరాజు తెలిపారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని చెప్పారు.

# దేశవ్యాప్తంగా అన్ని ఇంజనీరింగ్ కార్యాలయలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి.

**•-జాతీయ ఇంజినీరీస్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్**






కొత్తగూడెం: సెప్టెంబర్ 15న జాతీయ ఇంజనీర్ల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని కేంద్ర, రాష్ట్ర ఇంజనీరింగ్ శాఖల్లో ఘనంగా నిర్వహించాలని జాతీయ ఇంజనీర్ల సంఘం గౌరవ సలహాదారు, కార్యనిర్వాహక ఇంజనీర్ టి. మధుకర్ పిలుపునిచ్చారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని 29 రాష్ట్రాల ఇంజనీర్ల సంఘాల అధ్యక్షులకు, దేశంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఇంజనీర్లకు ఇంజనీర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని శాఖల్లో ఇంజనీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా ఇంజనీర్లకు సూచించాలని రాష్ట్రాల అధ్యక్షులను కోరారు.ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని జిల్లా కేంద్రాల్లో ఇంజనీర్ల సంఘం కార్యాలయాలు, ఇంజనీర్ల అతిథి గృహాల ఏర్పాటుకు ప్రభుత్వాల దృష్టికి ప్రతిపాదనలు తీసుకెళ్లి మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని 29 రాష్ట్రాల అధ్యక్షులకు దృశ్య సమావేశం ద్వారా సూచించారు.దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, మౌలిక సదుపాయాల రూపకల్పన, నిర్మాణంలో ఇంజనీర్ల సేవలు వెలకట్టలేనివని మధుకర్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ ఉద్యోగులకు పట్టణ సముదాయాల తరహాలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే మరింత వేగంగా, మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయా ప్రభుత్వాలకు తెలియజేయాలని రాష్ట్రాల అధ్యక్షులను కోరారు.ఇంజనీర్లకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారి సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ దృశ్య సమావేశంలో ఉత్తరాఖండ్‌కు చెందిన టాకొల, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వీరేందర్, పాండే, మధ్యప్రదేశ్‌కు చెందిన వినోద్, ఢిల్లీకి చెందిన వినోద్, ముంబైకి చెందిన రాజు తదితర రాష్ట్రాల ఇంజనీర్ల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ దర్శకుడు సుకుమార్ నుకలిసినగీతంఅధ్యాపకుడు పరిశోధనా ప్రతుల సమర్పణసుకుమార్ పుస్తకానికి ముందుమాట.



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ జె.డి. ప్రభాకర్, ప్రఖ్యాత భారతీయ చిత్ర నిర్మాత, దర్శకుడు, కథా సంభాషణల రచయిత సుకుమార్ ను ఇటీవల కలిశారు. దేశీయ భాషల సామాజిక-ఆర్థిక ప్రాముఖ్యతను, సుస్థిర జాతీయాభివృద్ధిలో వాటి పాత్రను వివరిస్తూ తాను చేసిన పరిశోధనను ఆయనకు అందజేశారు. డాక్టర్ ప్రభాకర్ తన మూడు రచనలైన'సోషియో-ఎకనామిక్ ప్రొఫైలింగ్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్', 'ఇండిజినస్ లాంగ్వేజెస్ యాజ్ ఇంజిన్స్ ఆఫ్ ఎకనామిక్ డెవలప్ మెంట్', 'లాంగ్వేజ్ (ఆర్థిక వ్యవస్థ -- భాష)'లను సుకుమార్ కు ఇచ్చారు. ఉపాధి, ఆర్థిక సమ్మిళతం, జాతీయాభివృద్ధికి దోహదపడగల వాటి సామర్థ్యాన్ని ప్రదర్శించడం ద్వారా, మాతృభాషా ఆధారిత విద్యతో సహా దేశీయ భాషలను బలోపేతం చేయాలని ఆయన పరిశోధన వాదిస్తుంది. డాక్టర్ ప్రభాకర్ కృషి హైడెల్ బర్గ్ విశ్వవిద్యాలయం, లండన్ విశ్వవిద్యాలయం, హంబోల్డ్విశ్వవిద్యాలయంతో సహా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ విద్యా సేకరణలలో నమోదు కావడం ద్వారా గుర్తింపు పొందింది.దృశ్య కథనం, కథన నిర్మాణం, కథా సంభాషణలలో (స్క్రీన్ రైటింగ్) సుకుమార్ విలక్షణమైన విధానాన్ని పరిశీలించే ఒక పాండిత్య గ్రంథమైన, డాక్టర్ ప్రవీణ్ యజ్జల రచించిన 'స్క్రీన్ ప్లే రైటర్ మాస్టర్ సుకుమార్' పుస్తకానికి డాక్టర్ ప్రభాకర్ ముందు మాటను కూడా రాశారు.సాంస్కృతిక పురోగతి, ఆర్థిక సాధికారత, జాతీయ అభివృద్ధికి కీలకమైన ఆస్తులుగా ఉన్న భారతీయ భాషలను పరిరక్షించడం, ప్రోత్సహించడంపై విద్యావేత్తలకు, సినిమా రంగానికి ఈ సమావేశం ఒక ఉమ్మడి చర్చకు వేదికగా నిలిచింది.

# తిరువూరులో ఘనంగా మట్టి వినాయక బొమ్మలు ఉచిత పంపిణీ కార్యక్రమములో తిరువూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్!

**•మండల రెవెన్యూ తాసిల్దార్ డి.చంద్రమౌళి!**

**•పర్యావరణ హిత వినాయక చవితికి మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి!**



పట్టణ ప్రముఖులు కుందా వెంకటేశ్వరరావు (జియో పెట్రోల్ బంక్) ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్

ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు అని ఏ.కుమార్ తెలిపారు.ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలి మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడాలని పిలుపు పర్యావరణహిత వినాయక చవితికి ప్రజలు సహకరించాలి.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు దూరంగా ఉండాలి మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలినీటి కాలుష్యాన్ని నివారించేందుకు మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి.భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిదే.పండుగలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి అని తెలిపిన రెవెన్యూ డివిజనల్ అధికారి కుమార్

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో డి.చంద్రమౌళి,పట్టణ ప్రముఖులు కంచర్ల ముత్య ప్రసాద్,హీరో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పివి రావు,నాళ్ళ సాయి ప్రసాద్, జె.వెంకటరమణయ్య,సంక రవిప్రసాద్,కొల్లిపర సుబ్బారావు,గుండా రంగారావు,జ్వాల నరసింహారావు డి.వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య భరోసా.. ఆపన్నులకు అండగా ప్రజా ప్రభుత్వం

**•మక్తల్ క్యాంపు కార్యాలయంలో 229 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



మక్తల్ పట్టణంలోని మంత్రి వాకిటి శ్రీహరి క్యాంపు కార్యాలయంలో 229 మంది లబ్ధిదారులకు 88 లక్షల 97 వేల 890 రూపాయల. సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అనారోగ్యంతో చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ....

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఖరీదైన వైద్య చికిత్సల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వాకిటి లలితమ్మ



నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని ఒకటో వార్డుకు చెందిన కోళ్ల పార్వతమ్మ,నరసింహులు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకకు మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత హాజరయ్యారు.

ఈ సందర్భంగా నూతన గృహంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని వాకిటి వారి కానుకను అందజేసి ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఇంట్లో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

అనంతరం మక్తల్ మండలం కర్నె గ్రామానికి చెందిన పద్మమ్మ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మంత్రి సతీమణి వాకిటి లలిత గారు

ఇటి కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ చైర్మెన్ శ్రీమతి వాకిటి మానస హనుమంతు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధికంగా ఉన్నవాళ్లు.

## ఆర్య వైశ్య సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధికంగా ఉన్నవాళ్లు.. అని



ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలున్నప్పటికీ.. ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టపడలేదన్నారు

కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్యవైశ్యులు..

**నేను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే..**

గ్రామంలో ఎంత పేదవాడు పోయినా కనీసం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్యవైశ్య సోదరులు. అని గ్రామంలో ఏ శుభకార్యం ఉన్నా మొదట గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్య సోదరులే..

ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులు.. అవి వ్యవసాయం, వ్యాపారం.. అని

మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్‌లు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను ఆర్యవైశ్యులకే ఇచ్చారు..

జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు అయిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్యనే.. అని

రోశయ్యకు అవకాశం, గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ..

శాసనమండలిలో దూకుడుగా నేను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే పైకి వస్తామని ఆశీర్వదించారనీ గుర్తు చేశారు

నన్ను ముందు గుర్తించింది రోశయ్య..

రోశయ్య విమర్శించే వారు కాదు, తిట్టే వారు కాదు.. రోశయ్య చురకలు వేసేవారు అని

రాష్ట్రం విడిపోయినా రోశయ్య గౌరవాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున ఆయన విగ్రహం ఏర్పాటు చేశాం.. అని తెలిపారు

రోశయ్య విగ్రహం ఏర్పాటు పైన కొంతమంది విమర్శలు చేశారు..

నాలుగు దశాబ్దాల క్రితమే నేను హైదరాబాద్‌కు వచ్చాను.. మంచైనా, చెడైనా నాది ఇక హైదరాబాద్ అని రోశయ్య అన్నారు..

ఆయన మాటలను గౌరవించి విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం.. అని పేర్కొన్నారు

ఆర్యవైశ్యులను వివిధ ప్రాంతాల్లో రకరకాల పేర్లతో పిలుస్తారనీ

ప్రపంచ స్థాయి నాయకుడు ఒకే ఒక్కరు మహాత్మా గాంధీ..ప్రపంచంలో ఏ దేశం పోయినా మహాత్మా గాంధీ గొప్పతనం తెలియని వారు ఉండరన్నారు భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ..ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వకారణం అని అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారన్నారు పొట్టి శ్రీరాములు పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది..దేశ సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణాలు ఇస్తే, పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారనీ గుర్తు చేశారు

ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదనీ

ఆర్యవైశ్యుల పట్ల మా ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది..

పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగపడాలన్నారు

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం కోసం సహాయం అందిస్తుందనీ

నేను మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తా..

కలిసి ఉంటేనే మీకు బలం.. సమైక్యంగా ఒక్కతాటిపై నడిస్తే అందరూ గౌరవిస్తారన్నారు

ఆర్యవైశ్యులకు ఒక కార్పొరేషన్ పదవి ఇచ్చాం..

కొడంగల్‌లో ఒక మున్సిపాలిటీలో ఆర్యవైశ్య కులానికి చైర్మన్ పదవి ఇచ్చాం.. అని గుర్తు చేశారు రాజకీయాల్లో మీ వాటా మీరు తీసుకోవాలి.. కలిసి కట్టుగా ఉన్నప్పుడు ఇది సాధ్యమౌతుంది..ఆర్యవైశ్యులకు ముందు చూపు, జాగ్రత్త వాళ్ల డీఎన్ఏలోనే ఉందన్నారు

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు. జిల్లా ఎస్పీ.

. నారాయణపేట జిల్లాలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా, ఆనందోత్సవాలతో నిర్వహించుకోవాలని నారాయణపేట ఎస్పీ వినీత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు చెప్పారు. వినాయకుడి ప్రతిష్ఠాపన నిమజ్జన ఊరేగింపులో సౌండ్ సిస్టమ్ ప్రభుత్వం నిర్దేశించిన పరిమితులతో వినియోగించాలని, డీజే లకు అనుమతి లేదన్నారు. మండపాల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

# శివాని ధాభా ప్రారంభించిన బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ భానుతు వీరు నాయక్





లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ బైపాస్‌రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శివాని ధాబాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరునాయక్ మాట్లాడుతూ వినియోగదారులకు రుచికరమైన వంటకాలను అందచేయాలని యజమాని మాలోత్ గాంధీకీ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలగ రామవరం ఉపసర్పంచ్ పురుషోత్తం వాంకుడోత్ శ్రీను, లచ్చు, గణేష్, దినేష్, వెంకన్న, శ్రీను, సతీష్, లక్ష్మణ్, శశాంక్, మహాలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# తొలి టీ20..

## అఫ్గానిస్థాన్‌పై భారత్ ఘన విజయం




దిల్లీ: అఫ్గానిస్థాన్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 157 పరుగుల లక్ష్యాన్ని.. 13.4 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అభిషేక్ శర్మ 82 పరుగులతో (32 బంతుల్లో) సత్తా చాటాడు. ఇషాన్ కిషన్ 42 రన్స్ చేశాడు. సంజు శాంసన్ 10 పరుగులు మాత్రమే చేశాడు. అఫ్గానిస్థాన్ బౌలర్లలో మహ్మద్ నబీ 2 వికెట్లు, అజ్మతుల్లా ఒమర్‌జాయ్ ఒక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది.

అంతకు ముందు బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 156/8 స్కోరు చేసింది. అజ్మతుల్లా ఒమర్జాయ్ (64లి) హాఫ్ సెంచరీ బాదాడు. నబీ (33) మినహా మిగతావారంతా విఫలమయ్యారు. అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లు, బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవరి తలో వికెట్ తీశారు. ఇబ్రహీం జద్రాన్ (11), నూర్ అహ్మద్ (0) రనౌటయ్యారు. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో శివమ్ దూబే 21 పరుగులు ఇవ్వడం గమనార్హం.

# క్షమించేస్తా.. ప్రతీకారం తీర్చుకొనే వ్యక్తిని కాదు: స్మృతి మంధాన




ప్రస్తుత భారత మహిళా క్రికెట్‌లో స్మృతి మంధాన సూపర్ స్టార్. ఇటీవలే టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గానూ ఘనత సాధించింది. ప్రస్తుతం ఆసియా కప్ ఫైనల్ కోసం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మంధాన ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొంది. సదరు వ్యాఖ్యాత రాజ్ షమాని అడిగిన ప్రశ్నకు మంధాన కాస్త భావోద్వేగానికి గురైంది. తాను కేవలం క్రికెట్ గురించి మాత్రమే మాట్లాడతానని మంధాన వ్యాఖ్యానించిన వీడియో వైరల్‌గా మారింది.

షమాని: మీ జీవితంలో ఇప్పటి వరకు ఎదుర్కొన్న అత్యంత కఠినమైన రాత్రి ఏది?

కాసేపు ఆలోచించిన మంధాన స్పందిస్తూ.. "వరల్డ్ కప్ గురించి అనుకుంటా' అని వ్యాఖ్యానించింది. ఆ వెంటనే భావోద్వేగానికి గురైంది. "నేను కేవలం క్రికెట్ గురించి మాత్రమే మాట్లాడతా" అని చెప్పిన ఆమె కొవిడ్ సమయం కూడా అత్యంత కఠినమైందిగా పేర్కొంది. గతంలో పలాశ్ ముచ్చల్‌తో పెళ్లి వరకూ వెళ్లిన సంగతి తెలిసిందే. అర్ధంతరంగా రద్దు కావడంతో కొన్నాళ్లు ఆమె మానసికంగానూ ఇబ్బంది పడింది. ఇప్పుడు ఆ ఘటనను గుర్తుకొచ్చి ఉంటుందని పలువురు కామెంట్ చేస్తున్నారు.

**క్షమిస్తా కానీ.. మరిచిపోను**

తన క్యారెక్టర్‌పై మంధాన ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "ఎవరూ నాకు అంత దగ్గరగా అనిపించరు. కానీ, నాకు చాలా కోపం వస్తుంది. అందుకే నాతో పెట్టుకోవద్దు అనే ధోరణితో ఉండేదాన్ని. నేను మీ దారికి అడ్డురానంత వరకూ.. నా దారికి అడ్డు రావద్దని కోరుకుంటా. నేనేమీ ప్రతీకారం తీర్చుకొనే వ్యక్తిని కాదు. అలాగని వెంటనే మరిచిపోను. ఎవరికీ చెడు మాత్రం చేయను. మనుషులను క్షమిస్తా కానీ... ఆ ఘటనను మరిచిపోను" అని మంధాన తెలిపింది.



# ఆకాశానికి విమాన ఛార్జీలు

## గిరాకీ పెద్దగా లేకున్నా మండుతోన్న టికెట్ ధరలు




**2025 మార్చి-2026 జూన్ మధ్య**
**20.5% పైకి**

ఈనాడు వాణిజ్య విభాగం

72 దేశీయ మార్గాల్లో 2025 మార్చి నుంచి 2026 జూన్ మధ్య సగటు విమాన ఛార్జీలు 20.5 శాతం మేర పెరిగాయి. ఇవి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఇచ్చిన అధికారిక గణాంకాలు. ఈ పెరుగుదల 35 శాతం వరకూ ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

### ఒకప్పుడిలా... ఇప్పుడు...

| ఏడాది కిందట సగటు విమాన ఛార్జీలు | ఇప్పుడు |
|---|---|
| ₹5,000 - 5,500 | ₹7,000 - 7,500 |

ఇది కేవలం ఒక అంచనా మాత్రమే. విమాన మార్గం, బయలుదేరే సమయాన్ని బట్టి ఇవి ఇంకా ఎక్కువ ఉండొచ్చు.

### ఇప్పట్లో విమాన ఛార్జీలు తగ్గేలా కనిపించడం లేదు

ఒక పక్క దేశీయ ప్రయాణికుల రద్దీ తగ్గుతున్నా, విమానయాన సంస్థలు మాత్రం ఛార్జీలను తగ్గించక పోగా, పెంచుతున్నాయి. గిరాకీ ఎంత వేగంగా తగ్గుతోందో, అంతకంటే ఎక్కువ వేగంగా సర్వీసులను తగ్గించుకుంటున్నాయి. దీంతో ఛార్జీలను తగ్గించాల్సిన అవసరం లేకుండా చేసుకుంటున్నాయి.

### సర్వీసులు 38% దాకా తగ్గాయి

దేశీయ ప్రయాణికుల రద్దీ జనవరి-జూలైలో అంతక్రితం ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 0.64 శాతం పెరిగింది. అయిదేళ్లలోనే ఇది అతి తక్కువ వృద్ధి. జులైలో రద్దీ 5% మేర తగ్గింది. అయితే విమానయాన సంస్థలు ఇంత కంటే వేగంగా తమ సర్వీసులను తగ్గించాయి.

- జులైనే తీసుకుంటే స్పైస్‌జెట్ 38% మేర కోత
- ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్, ఇండిగో కూడా 3-19% మేర కోత

సర్వీసులు తగ్గితే, సహజంగా తక్కువ సీట్లు అందుబాటులో ఉంటాయి. అప్పుడు గిరాకీ తగ్గినా, ఛార్జీల ధరలు పెరుగుతాయన్నమాట.

గత కొద్ది నెలలుగా 15 రోజుల ముందు బుకింగ్ ధోరణి చూస్తే టికెట్ ధరలు కనీసం 35 శాతం అధికంగా ఉండడం పరిస్థితికి అద్దం పడుతోంది.

### విమాన ఇంధన ధర ప్రియం కావడమూ..

రద్దీ తగ్గడం, సర్వీసుల కోత విషయాన్ని పక్కనపెడితే విమానయాన సంస్థలకు పెరిగిన ముడి చమురు ధరల రూపంలో ఇబ్బందులు ఎదురుమతున్నాయి.

- ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఏటీఎఫ్) ఖర్చులు ఎక్కువ
- పాకిస్థాన్ గగనతలంపై ఆంక్షలు, పశ్చిమాసియా సెగలు చల్లారకపోవడం వల్ల అదనపు ఇంధనం అవసరం
- దీని వల్ల సర్వీసుల్లో కోత.

### సర్వీసుల గణాంకాలు

2024 జులైతో పోలిస్తే ఈ ఏడాది జులైలో **10,000** వరకు సర్వీసులు తగ్గాయి

2022 జులైలో కరోనా కారణంగా డిపార్చర్లు **75,875** కు పరిమితం

### అయినా ఖాళీగా ఏం వెళ్లట్లేదు

గడ్డు పరిస్థితుల్లో విమానయాన సంస్థలు చేపట్టిన ఈ చర్యల వల్ల ప్రయాణికుల సీట్ల భర్తీ (పీఎల్ఎఫ్) బాగుంది.

**85.3%** ఈ ఏడాది జులైలో ప్రతీ 100 సీట్లకు **85.3** సీట్లు భర్తీ అయ్యాయి.

- వర్షాకాలం అయినా ఈ స్థాయిలో భర్తీ కావడానికి సర్వీసులు తగ్గడం కారణం.
- ఏప్రిల్-జూన్‌లో విమాన టికెట్ల వ్యాపారం వృద్ధి చెందిందని ప్రయాణ బుకింగ్ వ్యాపార సంస్థలు చెబుతున్నాయి.

మొత్తం మీద గిరాకీపైనే కాకుండా, విమానయాన సంస్థలు ఎన్ని సీట్లు మార్కెట్లో అందుబాటులోకి తీసుకొస్తున్నాయన్న దానిపై ఛార్జీలు ఆధారపడతాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇప్పట్లో ఛార్జీల తగ్గింపు దిశగా విమానయాన కంపెనీలు ఆలోచించకపోవచ్చు.



# మనీ మ్యూల్ ఖాతాలకు కొత్త నిబంధనలు

హైదరాబాద్: సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలు, అక్రమ లావాదేవీలకు ఉపయోగించే మనీ మ్యూల్ ఖాతాల నియంత్రణకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కొత్త నిబంధనలను సిద్ధం చేసింది. సైబర్ నేరాల ద్వారా వచ్చిన సొమ్మును బదిలీ చేసేందుకు వాడే అనుమానాస్పద ఖాతాలపై బ్యాంకులు విధించే తాత్కాలిక డెబిట్ హోల్డ్‌కు గరిష్ఠంగా 60 రోజుల గడువును ప్రతిపాదించింది. బ్యాంకులు, ప్రజల నుంచి అక్టోబరు 2 వరకూ సూచనలు, అభిప్రాయాలను ఆహ్వానించింది. వీటన్నింటి పరిశీలన అనంతరం తుది మార్గదర్శకాలను 2027 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తారు. కావాలనుకుంటే బ్యాంకులు ముందుగానే అమలు చేయవచ్చు.




**రూ.1,000 దాటితే..**

కృత్రిమ మేధ (ఏఐ) ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ (ఎమ్ఎల్) సాంకేతికతల ద్వారా అనుమానాస్పద నగదు బదిలీలను బ్యాంకులు గుర్తిస్తాయి. రూ.1,000 లేదా అంతకంటే ఎక్కువ మొత్తంతో ఉన్న సందేహాస్పద బదిలీలను గుర్తించిన వెంటనే బ్యాంకులు తాత్కాలికంగా డెబిట్ హోల్డ్ విధించవచ్చు. ఖాతాదారు సాధారణ లావాదేవీలకు భిన్నంగా ఉండటం, ఖాతాలో పెద్ద మొత్తంలో నిధులు జమ కావడం, ఇప్పటికే సైబర్ నేరాల జాబితాలో ఉన్న ఖాతాలతో సంబంధం ఉండటం ఆధారంగా వీటిని గుర్తిస్తారు. అనుమానం ఉన్న మొత్తానికే హోల్డ్‌ను పరిమితం చేయడం సాధ్యమైనప్పుడు, ఖాతాను నిలిపివేయాల్సిన అవసరం ఉండదు. ఖాతా స్థాయిలో హోల్డ్ విధించడం చివరి ప్రత్యామ్నాయంగా, అదీ అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే ఉండాలని ముసాయిదా స్పష్టంగా పేర్కొంది.

**20 రోజుల గడువు**

డెబిట్ హోల్డ్ విధించిన వెంటనే బ్యాంకు ఖాతాదారుడికి కారణాలు, తొలగించుకునే విధానం, సంప్రదించాల్సిన అధికారి వివరాలను తెలియజేయాలి. లావాదేవీ లేదా ఖాతా నిజమైనదేనని వివరించేందుకు ఖాతాదారుడికి 20 రోజుల సమయం ఇవ్వాలి. వివరణ అందిన తర్వాత బ్యాంకు దాన్ని పరిశీలించి, 10 రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలి. వివరణ రాకపోతే హోల్డ్ విధించిన తేదీ నుంచి 30 రోజుల్లోగా బ్యాంకు నిర్ణయం తీసుకోవాలి.

ఖాతాదారుడు ఇచ్చిన వివరణ సంతృప్తిగా ఉంటే బ్యాంకు హోల్డ్‌ను వెంటనే తీసేయాలి. వివరణలో అనుమానాలుంటే, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ ద్వారా పోలీసులకు తెలియజేయాలి. విచారణ అధికారి నుంచి హోల్డ్‌ను కొనసాగించాలని ఆదేశాలు వస్తే, వెంటనే బ్యాంకులు వాటిని అమలు చేయాలి. కేసును పోలీసులకు పంపిన తేదీ నుంచి 30 రోజుల్లోగా హోల్డ్ కొనసాగించాలనే ఆదేశాలు రాకపోతే, 31వ రోజున హోల్డ్‌ను తీసేయాలి.

పోలీసులు, లేదా విచారణ అధికారుల నుంచి ఆదేశాలు లేని పరిస్థితుల్లో తాత్కాలిక డెబిట్ హోల్డ్ గరిష్ఠంగా 60 రోజులు మాత్రమే ఉండాలి. ఇందులో మొదటి దశలో బ్యాంకు పరిశీలన, ఖాతాదారుడు వివరణ ఇచ్చే సమయం కలిసి 30 రోజులు, ఆ తర్వాత దర్యాప్తు సంస్థ నుంచి వచ్చే ఆదేశాల కోసం మరో 30 రోజులు కలిసి ఉంటాయి.

# ఏఐ స్పీడుకు కళ్లెం వేయాల్సిన టైమొచ్చింది: టెక్ దిగ్గజాలు

కృత్రిమ మేధ శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న తీరు ఆందోళన కలిగిస్తోంది. రానున్న పదేళ్లలో 10 శాతానికి పైగా మనుషులు ఏఐ కారణంగా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ఆంత్రోపిక్‌కు చెందిన పరిశోధకుడు ఇవాన్ హుబింగర్ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ సైతం కృత్రిమ మేధతో ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. ఈ సాంకేతిక వేగానికి ఇకనైనా కళ్లెం వేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐ సామర్థ్యాల పెంపును తగ్గించాలని కంపెనీలను కోరారు. ఓపెన్‌ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మన్, ఎక్స్‌ఏఐ అధిపతి ఎలాన్‌మస్క్ సైతం డారియో అభిప్రాయానికి మద్దతు పలికారు.
స్వయంగా తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకునే సూపర్‌ఇంటెలిజెన్స్ వ్యవస్థలను రూపొందిస్తుండడంతో.. తమను తాము మెరుగుపరుచుకునే సామర్థ్యం ాా× వ్యవస్థల్లో పెరుగుతోందని డారియో ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో కృత్రిమ మేధకు చెందిన ఏజెంట్లు బాహ్య వ్యవస్థలను యాక్సెస్ చేయడానికి ప్రయత్నిస్తున్న విషయాలను గుర్తు చేశారు. ఏఐని ఇలాగే వదిలేస్తే అది త్వరలోనే స్వయంప్రతిపత్తి గల వ్యవస్థలను సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరో 6-12 నెలల్లో ఆ సమూహం మొత్తం ఇంటర్నెట్‌ను స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదే జరిగితే కొన్ని వందల బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.

మనీ మ్యూల్ ఖాతాలకు కొత్త నిబంధనలు

అయితే, తాను సాంకేతిక పురోగతిని పూర్తిగా నిలిపివేయాలని చెప్పట్లేదన్నారు. దానికి బదులుగా, కంపెనీలు తమ మోడళ్ల భద్రతను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి ఏఐ కంపెనీలకు మరింత సమయం అవసరమని డారియో పేర్కొన్నారు. కృత్రిమ మేధ వేగానికి బ్రేకులు వేయడానికి మూడు-దశల ప్రణాళిక ను వివరించారు. ఇరాన్‌కు మద్దతిస్తోన్న యెమెన్‌లోని హూతీలు క్షిపణులను అభివృద్ధి చేయడానికి తమ ఏఐ చాట్‌బాట్ క్లాడ్‌ను ఉపయోగిస్తున్నట్లు ఆంత్రోపిక్ (ూాత్ష్ట్రతీశీజూఱం) ఇటీవల తమ నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలో డారియో తాజా హెచ్చరికలు చేయడం గమనార్హం.

డారియో సూచించిన పరిష్కారాలు..

ఏఐ వినియోగంలో భద్రతను ధ్రువీకరించడానికి.. కంపెనీలలో నిరంతరం పర్యవేక్షించే స్వతంత్ర భద్రతా నిపుణుల నియామకం.

భద్రతా ప్రమాణాలను నెలకొల్పడానికి, అనియంత్రిత అభివృద్ధిని నిరోధించడానికి అగ్రగామి ఏఐ సంస్థల మధ్య సమన్వయం.

శక్తిమంతమవుతున్న ఏఐ వ్యవస్థల వల్ల కలిగే ప్రమాదాలను గుర్తించి, ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాల మధ్య సహకారం.